# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు 'ప్రజాభూమి' సంక్రాంతి శుభాకాంక్షలు

**సెలవు**

సంక్రాంతి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. కావున బుధవారం ప్రతిక వెలువడదు. పునర్దర్శనం .గురువారం


కాకినాడ | సంపుటి:01 | సంచిక:13 | మంగళవారం | జనవరి 14 , 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# సాంప్రదాయమంటే సంసారాలు తీయడమేనా...?



-ప్రజాసేవంటే పచ్చని కాపురాల్లో కుంపట్లు పెట్టడమా..
-పుట్టక ముందే పిండాలను పిసికేయడమా...
-మన సంసారం అందరికి తెలిసిందే...
-అందరి సంసారాలపై సొల్లు కూతలు కూస్తుంటే..
-మనము చేసే సేవేమిటో లోకానికి తెలుసు..
-కాకిలాగా మళ్ళీ కారు కూతలు కూస్తుంటే ..
-చేసేది శివపూజ వెళ్ళేది....అన్నట్లుగా...
-మన బ్రతుకే దుర్భరం...ఇంకొకరి బ్రతుకుపై బలుపు మాటలా...
-బీఎస్ఎన్ ఎల్ మూగబోయింది..ఐడియా జీవితాన్ని మార్చలేక పోయా..
-అంతా ఆ దేవుడేది అనుకుంటే అదేవుడికే దిక్కులేక పోయే
-ఎవరి ఆశయం కొసమో ఆయాస పడితే ఆ ఆశయానికే ఆయాశం వస్తుంటే..
-ఇక మనకు ఆశ్రయం ఇచ్చేదేవరానని ఆలోచన చేసుకోకుండా ...
-సాంప్రదాయం సేవంటూ సొల్లు మానుకోక తప్పదేమో..
-ఈ తెగిన గాలిపటం ఇంకెన్ని కొంపలు కూల్చుతుందో మరి..
-అందుకే కరోనా మళ్లీ వస్తుందనేది....
-ఓ కాకీ నీకిక కావు కావు మనే ఖర్మ తప్పదేమో..
-ఓ కాలమ ఏమిటే ఈ కాకి గోల..

2





2

## అయిదుగురు ఐపిఎస్ ల బదిలీ ..



## పల్లెలో సందడి .. చాలా ఆనందంగా ఉంది: పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సంక్రాంతి పర్వదినాలలో పల్లెలో సందడి చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని అన్నారు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కల్యాణ్ .. తెలుగు ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక లేఖను పోస్ట్ చేశారు. "రంగవల్లులు.. గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు.. హరిదాసులు.. భోగిమంటలు.. పిండివంటల సమ్మేళనమే సంక్రాంతి. అటువంటి సరదాల కోసం నగరాలన్నీ పల్లెలవైపు పరుగులు తీశాయి.ఇది ప్రజలకు పండుగపై ఉన్న మక్కువను తెలియజేస్తుంది. ఉపాధి కోసం పల్లె బిడ్డలు నగరాలకు వలసపోవడంతో గ్రామాలు జనాలు లేక పలుచబడ్డాయి. ఈ సంక్రాంతి పండుగవేళ పల్లెలు పిల్లాపాపలతో కళకళలాడుతుంటే సంతోషంగా ఉంది. పల్లె సౌభాగ్యమే... దేశ సౌభాగ్యం. ఆనందాలు, సిరి సంపదలతో పల్లెలు శుభిక్షంగా శోభిల్లాలని, తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని జనసేనాని పేర్కొన్నారు.

# నారావారిపల్లెలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరం

**-గ్రామస్తులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులు**
**-చిన్నారులు, మహిళలకు క్రీడల పోటీలు**
**- బహుమతుల అందజేత**
**-స్వగ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన సీఎం**

ప్రజాభూమిప్రతినిధి,నారావారిపల్లె :-

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి నారా లోకేష్, నందమూరి రామకృష్ణ, ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుంధర, బాలకృష్ణ చిన్నల్లుడు ఎంపీ శ్రీభరత్, చిన్నకుమార్తె తేజస్వినితో పాటు పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గ్రామానికి చెందిన చిన్నారులు, మహిళలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు.

మిగతా 2లో

## పండుగ పూటా ప్రజాసేవలోనే

2లో



# ప్రజాపాలనలో మేటి...ఏలూరు ఎమ్మెల్యే బడేటి









**-బడేటి అంటే భరోసా అంటున్న కార్యకర్తలు**
**-నిత్య శ్రామికుడై , ప్రజాకాంక్షకుడిగా ఆదర్శంగా నిలుస్తున్న బడేటి చంటి**

మత్తే బాబి,స్పెషల్ కరస్పాండెంట్ - ప్రజా భూమి

ఏలూరు జిల్లా కేంద్రమైన ఏలూ రులో కూటమి అభ్యర్థిగా బడేటి చంటి తన ప్రధాన ప్రత్యర్థి వైసీపీ సీనియర్ ఎమ్మెల్యే ఆళ్ల నానిపై గత ఎన్నికలలో భారీ విజయం సాధించారు దివంగత నేత బడేటి బుజ్జి సోదరుడుగా తొలిసారిగా ఏలూరు అసెంబ్లీ బరిలో దిగిన బడేటి చంటి ఏలూరు అసెంబ్లీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భారీ మెజార్టీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన బడేటి రాధాకృష్ణయ్య(చంటి) 62 వేల 388 ఓట్ల భారీ ఆధిక్యతతో విజయం సాధించారు.బడేటి చంటికి లక్షా 11 వేల 562 ఓట్లు, వైసీపీ అభ్యర్థి, మాజీ మంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని)కి కేవలం 49 వేలు 174 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గం మొత్తంగా రెండు లక్షల 35 వేల 345 ఓట్లు ఉండగా వీటిలో లక్షా 65 వేల 132 ఓట్లు పోలయ్యాయి. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 14 మంది పోటీకి దిగారు.నోటాకు వెయ్యి 212 ఓట్లు,ట్రాన్స్ జెండర్స్ కు 47 వచ్చాయి.

మిగతా 2లో

ప్రజాభూమి

## సంక్రాంతి సందర్భంగా సిక్కోలులో జానపద కళా జాతర



ప్రజాభూమి పలాస: సిక్కోలు జానపద కళా జాతర ఉత్సవాలు వజ్రపుతూరు మండలం రాజాం గ్రామంలో ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి సిక్కులు జానపద కళా జాతర అంటే ఉద్దాన పండుగ అని నానుడు ప్రతి ఆట ఈ జాతర నిర్వహించి పలు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు జరుగుతాయి వీటిని చూసేందుకు జిల్లా చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వస్తారు అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా సందడి వాతావరణం నెలకొంది సంక్రాంతి పండుగ ఒక్కరోజు ఉండటంతో గమ్యాలను చేరుకోవాల్సిన ప్రయాణికులతో జిల్లాలో ఉన్న అన్ని బస్ స్టేషన్లు జనాలతో కన్నుల విందుగా కనిపిస్తున్నాయి పల్లెల్లో పట్టణాల్లో ఎటు చూసినా బంధువులతో పిల్లలతో సంక్రాంతి పండుగ ముందుగానే కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది

# నారావారిపల్లెలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరం

మొదటిపేజీ తరువాయి

చిన్నారులకు బెలూన్ బ్లాస్టింగ్ (కాలికి బెలూన్ కట్టి తొక్కడం), గేమ్ గన్నీబ్యాగ్స్ (గోనె సంచుల్లో నిల్చుని పరిగెత్తడం) వంటి ఆటల పోటీలను సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్‌బాబు ప్రారంభించి తాను కూడా పాల్గొన్నారు. చిన్నారులు ఆటలు ఆడుతున్న సమయంలో సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులు ఆసక్తిగా తిలకించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారిని సీఎం అభినందించారు. అందరినీ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని వారి పేరు, ఏం చదువుతున్నారు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలందరికీ బ్యాగులను బహుమతిగా అందించారు. మహిళలకు భువనేశ్వరి, బ్రాహ్మణి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతితో పాటు పాల్గొన్నవారందరికీ బహుమతులు అందించారు. అనంతరం పలువురు బాధితులు, దివ్యాంగులు, వృద్ధులు తమ సమస్యలపై సీకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే పులివర్తి నాని, నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# పండుగ పూటా ప్రజాసేవలోనే

-సంక్రాంతి వేడుకలకు కుటుంబ సమేతంగా సొంతూరుకి సీఎం

క్షణం తీరిక లేకుండా అభివృద్ధి

-సంక్షేమ కార్యక్రమాలకు హాజరు

సీసీ రోడ్లు, పాఠశాల భవనాలు, విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణ పనులకు

శంకుస్థాపన చేసిన సీఎం

-మహిళల స్వయం ఉపాధికి ఈ-ఆటోలు అందజేత

-అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల మానసిక వికాసానికి

అండ్ గ్రో సంస్థతో ఒప్పందం

ప్రజాభూమిప్రతినిధి,నారావారిపల్లె

సంక్రాంతి పండుగకు కుటుంబ సమేతంగా స్వగ్రామం నారావారిపల్లె వెళ్లిన సీఎం చంద్రబాబు అక్కడా తీరిక లేకుండా ప్రజాసేవా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. సాధారణ రోజుల్లో పాలన వ్యవహారాల్లో బిజీబిజీగా ఉండే సీఎం చంద్రబాబు పండుగ పూట కూడా ఏమాత్రం విశ్రాంతి లేకుండా గడిపారు. ఉదయం స్థానిక నేతలతో కలిసి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం సొంతగ్రామం నుంచి చంద్రగిరి మండలంలోని వివిధ గ్రామాలకు అవసరమైన రోడ్లు, విద్యుత్ కేంద్రాలు, పాఠశాల భవనాలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. నాణ్యమైన నిత్యవసరాలకై ఒప్పందంమహిళా సంఘాలకు చౌకైన, నాణ్యమైన నిత్యావసర సరుకులు అందజేసేందుకు ఈజీ మార్ట్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ఈజీ మార్ట్ ద్వారా పలువురు మహిళలు అవగాహన కలిగేలా ఆన్లైన్‌లో నిత్యవసర సరుకులు కొనుగోలు చేశారు. మొత్తం ఎన్ని మార్టులు ఉన్నాయని మార్ట్ ప్రతినిధులను సీఎం ప్రశ్నించగా.. ప్రస్తుతానికి కుప్పంలో ఈజీ మార్ట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, త్వరలో తిరుపతి జిల్లా అంతటా మార్టుల ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 15 మంది మహిళలకు స్వయంఉపాధి నిమిత్తం సబ్సిడీతో ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేశారు. ఈ-ఆటోల ద్వారా నెలకు ఆయిల్ రూపంలో రూ.12 వేల వరకూ ఆదా అవుతుందని సీఎంకు అధికారులు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లల్లో 100 శాతం శారీరక, మానసిక, ప్రవర్తనా సంసిద్ధత తీసుకొచ్చేందుకు కేర్ అండ్ గ్రో సంస్థతోనూ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా నారావారిపల్లె పరిధిలోని 8 అంగన్వాడీ కేంద్రాల్లో దీన్ని అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని కుప్పంలో ప్రారంభించగా తల్లులు, అంగన్వాడీ టీచర్లు సంతృప్తిగా ఉన్నారని, చిన్నారులు కూడా యాక్టివ్‌గా వున్నారని సీఎం అన్నారు. అభివృద్ధి పనులకు శ్రీకారంసొంతూరు నారావారిపల్లె నుంచే పలు అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. చంద్రగిరి మండలంలోని రంగంపేటలో రూ.1.10 కోట్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, రూ.3.2కోట్లతో కందులవారిపల్లి, చిన్నరామాపురం, ఎ.రంగంపేట గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నారావారిపల్లెలో రూ. 4.27 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. సోలార్ రూఫ్‌టాప్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా.., పాలసీపై పూర్తి అవగాహనతో ఉన్నారా అని అధికారులను ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం రాయితీతో సోలార్ ఏర్పాటు చేసుకునేందుకు రాయితీ కల్పిస్తున్నామన్నారు. ఇతరులకు కూడా 2 కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి రూ. 60 వేలు రాయితీ అందుతుందని, వెచ్చించిన మిగతా మొత్తాన్ని గ్రిడ్‌కు విద్యుత్ అందించడం ద్వారా ఐదారేళ్లలో తీర్చుకోవచ్చన్నారు. ఇచ్చిన పాలసీ అందరూ అర్థం చేసుకోవాలన్నారు. రైతులకు స్పింకర్లు, డ్రిప్ పంపిణీసూక్ష్మ సాగునీటి పథకంలో భాగంగా రైతులకు డ్రిప్‌లు, స్ప్రింకర్లు పంపిణీని చేపట్టారు. తిరుపతి జిల్లాలోని రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన సామాగ్రి లారీలను జెండా ఊపి ముఖ్యమంత్రి ప్రారంభించారు.

# సంస్కృతి సాంప్రదాయాల సంక్రాంతి



ప్రజాభూమి పలాస:

భోగి పండుగ గ్రామాల్లో మొదలైన సందడి సంతులకు చేరుకుంటున్న ప్రజలు కిటకిటలాడిన పల్లెలు బస్టాండ్ లు రైల్వే స్టేషన్లు షాపింగ్ మాల్స్ మార్కెట్లో కన్నుల పండుగగా రంగురంగుల రంగవల్లులు వేవుకు జామున వినుల విందుగా వినిపించే హరిదాసుల సంకీర్తనలు జంగమ దేవరులు సిద్ధిశాల గంటారావు డూడూ బసవన్నలు శోభాయాన అలంకారం అన్నట్లు భోగి మంటలు కొత్త అల్లుళ్లు బంధువులతో కలకలలాడే గ్రామీణ ప్రాంతా లు నూతన వస్త్రాలతో అలరించే చిన్నారులు లంగా వాణి పరికిణిలతో సందడి చేసేపడుతులు ఇది తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి ఏడాదిలో ఒక్కసారి తెలుగువారు జరుపుకునే అతిపెద్ద పండగ సంక్రాంతి అచ్చ తెలుగుదనం ఉట్టిపడే విధంగా ఈ పండుగ జరగనుంది అమెరికాలో ఉన్న ఆస్ట్రేలియాలో ఉన్న ఏ దేశంలో ఉన్న ఆంధ్రాలో ఉన్న తెలుగు ప్రజలు తప్పకుండా చేసుకొనే పండగే సంక్రాంతికి ఎంతో విశిష్టత ఉంది పురాణాల నుంచి నేటి ఆధునిక యుగం వరకు సంక్రాంతి భారతీయులకు ఈ పండగ ఎంతో ప్రాధాన్యత కలిగిస్తుంది భారతీయులు సంక్రాంతి పండుగ జరుపుకుంటుండగా ఎక్కువగా తెలుగు ప్రజలే ఈ పండగను ఎంతో సాంప్రదాయంగా జరుపుతారు ఆంధ్రులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారం ఆదాయ వనరు ఖరీఫ్లో వరి పంటని ఎక్కువగా ఆశ్రయిస్తారు పంట సరిగ్గా జనవరి నెలకు నూర్పులకు వస్తుంది సంక్రాంతి కూడా జనవరిలోనే వస్తుండగా రైతులు ఈ పండుగకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు కల్లాల్లో ధాన్య లక్ష్మి పూజలు చేసిన తర్వాత కల్లాల నుంచి ధాన్యం ఇళ్లకు తీసుకువస్తారు సంక్రాంతి పండుగకు ధాన్యమమ్మి నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తారు పురాణాల్లో కూడా ఈ పండగకు ఎంతో విశిష్టత ఉంది రామాయణంలో రావణ దృష్టి పరిపాలన నుంచి శ్రీరాములు విముక్తి చేసి రావణుని సంహరిస్తాడు రావణుని దహనం చేసే రోజునే భోగిమంట వేస్తారని గ్రామీణులు నమ్మకం భోగిమంటలో పాత వస్తువులు పడేవేసి శర్ని వదిలింది అన్న అనుభూతి వారు పొందుతారు వాస్తవానికి సంక్రాంతికి నెల రోజులు ముందుగానే నెలకొంటు



పెడతారు ఆలయం వద్ద గుమ్మడికాయను పూజారులు కత్తితో గొంటుపెడతారే అక్కడ నుంచే పండగ రోజులు ప్రారంభమవుతాయని అప్పటినుంచి ధనుర్మాసం ప్రారంభమైందని మహిళలు ప్రతిరోజూ ఇంటి ముందు రంగు వాళ్ళతో పాటు ధనస్సులు ముగ్గులను కూడా వేస్తారు చనిపోయే పెద్దల ఆత్మల సంతృప్తి చేయడానికి బిక్షాటనకు వచ్చే జంగమ దేవరులతో పొగిడిస్తారు





వేవుకు జామున హరిదాసులు సామరాగం మౌనరాగం లో ఆలపించే సంకీర్తనలు కనుల విందుగా వినిపిస్తాయి ఉదయాన్నే గంగిరెద్దుల వారు డు బసవన్నతో విన్యాసాలు చేస్తారు సుదూర ప్రాంతాల్లో ఉన్న వారు పండగ పేరుతో ఇళ్లకు చేరుకుని సంక్రాంతిని ఆనందంగా జరుపుకుంటారు పేదవారైనా మధ్యతరగతి వారైనా భూస్వాములైన ధనవంతులైన పండుగను తమదైన శైలిలో జరుపుతారు తరతరాలుగా ఇదే ఆచారం కొనసాగుతోంది చనిపోయిన పెద్దలను సంక్రాంతి రోజున స్మరించుకుంటూ ముందుగా నూతన వస్త్రాలను వారికే అందాలని సమర్పిస్తారు తెలుగువారు సాంప్రదాయ వంటకాలు ఈ రోజుల్లోనే ఎక్కువగా వండుకుంటారు బూరెలు అరిసెలు కుడుములు పొంగడాలు గారెలతో పాటు మాంసాహారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో గొబ్బెమ్మ సంస్కృతి కొనసాగుతుంది

# ప్రజాపాలనలో మేటి...ఏలూరు ఎమ్మెల్యే బడేటి





మొదటిపేజీ తరువాయి

1952లో ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గం ఏర్పాటు కాగా,అప్పటి నుంచి 2024 సార్వత్రిక ఎన్ని కల వరకూ ఇంత భారీ మెజార్టీతో ఏ అభ్యర్థి గెలుపొందలేదు. 2019లో చంటి సోదరుడు బడేటి కోట రామారావు(బుజ్జి) వైసీపీ అభ్యర్థి నానిపై సుమారు మూడు వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. బుజ్జి మరణానంతరం ఆయన సోదరుడైన చంటికి నియోజక వర్గ బాధ్యతలు అప్పగించారు తెదేపా జాతీయ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు . బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి దాదాపు నాలుగున్నరేళ్లు టీడీపీని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి చంటి శాయశక్తులా కృషి చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకుండా ప్రతి నిమిషం పార్టీ కోసం పడిన కష్టం చంటికి ఈ రోజున భారీ విజయం తెచ్చిపెట్టింది . బడేటి కుటుంబం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉం టూ సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసేవారు.మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి ఉదయం ఐదు గంటల నుంచే ప్రజలకు అందుబాటులో ఉండేవారు. అదే బాటలో బడేటి చంటి కూడా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాదరణ చూరగొంటున్నారు. ఇలా అన్ని వర్గాలను తన శక్తి మేరకు పార్టీలకతీతంగా సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నారు నియోజకవర్గంలో కార్యకర్తల నుండి ప్రజల వరకు నేనున్నానంటూ భరోసా ఇస్తూ విద్య వైద్య ఉపాధి వంటి అంశాలను ప్రతి ఒక్క పేదవారి ఇంటికి చేర్చే విధంగా ట్రేడ్ మార్క్ పాలన కొనసాగిస్తున్నారుఏలూరు నియోజకవర్గంలో మంచినీరు,పారిశుద్ధ్యం, మౌలిక సదుపా యాల అంశాలలో అధికారులను ఎప్పటికప్పుడు సమన్వయపరిచి భవిష్యత్తులో ఏలూరు ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారుఏలూరు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తయ్యాలా చూస్తున్నారుఎన్నో ఏళ్లుగా ఏలూరు ఒకటవ మరియు రెండో పట్టణాన్ని కలిపే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి మరమ్మతులకు సైతం ఇంజనీరింగ్ నిపుణులను ఏలూరు తీసుకువచ్చి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు ఎన్నో ఏళ్లుగా ఆచరణకి నోచుకోని శనివారపు పేట కాజ్ - వే పై అందని ద్రాక్షగా ఉన్న శాశ్వత ఫ్లైఓవర్ నిర్మాణంకు సీఎం చంద్రబాబు గారితో మాట్లాడి నిధులు మంజూరు చేయించి ఏలూరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చారు.ఏలూరు నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అలుపెరగని పోరాటం చేస్తున్న బడేటి రాధాకృష్ణయ్య (చంటి)కు ఏలూరు నియోజకవర్గ





ప్రజలకు సంక్రాంతి నూతన కాంతి నింపాలని ప్రజా భూమి పత్రిక యాజమాన్యం కూడా ఆశిస్తుంది.

# సాంప్రదాయమంటే సంసారాలు తీయడమేనా...?

ప్రజాభూమి పాఠకులకు ,పత్రికను ఆదరిస్తున్న అభిమాన లోకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కొన్ని రకాల కథలు చదివిన ,తెలుసుకున్న సంబ్రాచ్చార్యాన్ని కలిగిస్తుంది. ఇలాంటి కథలు వింటే ఈ భూమి మీద జరిగే వివిధ నేరమయ సంఘటనలకు ఇలాంటి పనికిమాలిన మనుషులే ప్రధాన కారణమని చెప్ప వలసిన పరిస్థితి. పనికిమాలిన పనులు చేసే వారు పవిత్రమైన ప్రజా సేవ కు ముడిపెట్టడం సంసారమంటే ఏమిటో సాంప్రదాయ మంటేఏమిటో కొత్త అర్థాన్ని తెలియపరిచిన ఈ పాడు మనుషుల పనికిరాని చేష్టలు ఓ సారి తెలుసుకుంటే ఇంతటి పాడులోకంలో ఉన్నామా అని అనిపిస్తుంది..ఇంతకీ ఈ కథలోని సారాంశంలోకి వెళితే... అనగనగా ఒక నగరం.ఆ నగరాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద నగరంగా తీర్చిదిద్దుతామని విశ్వనగరంగా మార్చాలని ఇక్కడి ప్రభుత్వాలు చేస్తున్నాయి.నిజంగా ఆ నగరం అద్భుతమైనది అయితే ఈ కథలో చెప్పబోయే వారి పరిస్థితి ఎలా ఉంటుందో మరి.అయితే ఇంతటి నగరంలో ఒక మహిళా మణి ఉన్నారు.ఓ మథర్ తెరిస్సా ఓ సావిత్రి భాయి పూలే ,ఓ ఝాన్సీ లక్ష్మీభాయి ,ఓ రాణి రుద్రమదేవి లాగా తనకు తానుగా తానొక్కటే వైద్యములో విశేష సేవలు అందించే మహనీయురాలుగా ఊహించుకుని ఉత్తుత్తి ప్రసంగాలు చేస్తూ ఉత్తర కుమారుని లాగా ఉత్తర కుమారిని ప్రగల్భాలు పలుకుతూ ఉన్నవి లేనివి కల్పించుకుని తన కొంప ముంచుకుని ఊర్లో ఉన్న కొంపలు కూల్చడానికి కంకణం కట్టుకుంది.ఈ కొంపలు కూల్చే కుట్రల్లో తానొక బిఎస్ ఎన్ ఎల్ సిమ్ కార్డు ను ఎంచుకుంటే కొంతకాలానికి ఆ సిమ్ కార్డ్ ఈ ఫోన్ దెబ్బకు సిగ్నల్ వీక్ అయిపోయింది. సరే ఓ ఐడియా ఒక జీవితాన్ని మార్చేస్తుందని అనుకుని సిమ్ మార్చితే ఆ మొబైల్ ఊర్లో ఉన్న నెట్వర్క్‌కు అన్నిటిపై వాళుతు అందరి జీవితాల్లో చీకట్లు నింపాలని చూస్తూ తన జీవితంలో ఉన్న చీకటిని మరచి మరింత మబ్బులను అలుముకునేలా చేసుకున్న సందర్భం తలెత్తుతుంటే అందరి తలలపై రుద్దుతుంది ఆ దరిద్రాన్ని. ఇలా ఇన్ని రకాల పాడు పనులు చేస్తూ ఆ జీవితమే ఒక పాడులాగా అయిందనేది అందరికి తెలిసిందే అయినా ఆ పాడు జీవితాన్ని కప్పిపుచ్చుకునేందుకే చేయని పాపపు పనులు అన్ని ఇన్ని కావు.ఇలా ఒక నిండు జీవితంలో కి ఒక పాపిష్టి వెధవ ప్రవేశించి ఒక పచ్చని సంసారంలో పుందు పెడితే ఆ పాపిష్టి వెదవకు తొడబుట్టిన అక్క కంటే ఎక్కువ అయ్యింది. ఇలా ప్రకృతి నుంచి పుట్టుకొచ్చిన అక్క పాపిష్టి తమ్ముడి చేసే ప్రతి పాపం కు అండగా నిలిచింది. దీనికి సాంప్రదాయం అనే పేరు పెట్టి ఇతరుల సంసారల్లో దూరి ఆ సంసారాలు తీయడమే పనిగా పెట్టుకుంది. ఇలా సంసారాలలో చిచ్చుపెట్టి వెధవ తమ్ముడికి అండగా వెధవ తమ్ముడు చేసినపాపాలను పురిటిలోనే చంపేస్తుంది.దేనికి పేరు ప్రజాసేవ అని ముద్దుగా పిలుచుకుంటూ పచ్చని కాపురాల్లో చిచ్చు రేపుతుంటే చూస్తూ ఊరుకొంటే ఫర్వాలేదు లేదంటే అందరి ముందు ప్రజా సేవకురాలు గా బిల్డప్ ఇవ్వడం. ఇలా మన సంసారాలు గబ్బుపట్టి గలీజు అయితే అందరి సంసారాలపై సొల్లు కూతలు కూస్తుంటే నవ్వి పోతుంది ఈ లోకం.ఇలా చేస్తూ కూడా మనము చేసేది ప్రజా సేవ అంటూ చిలక పలకులు పలుకుతు కాకిలాగా కావు కావు మంటు ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుకుంటూ చేసేది శివ పూజ వెళ్ళేది ...లాగా అన్నట్లు దుర్భర బ్రతుకు బ్రతుకుతూ ఇతరుల పై బలుపు మాటలు బరితెగించి మాట్లాడుతుంటే బరువెక్కిన హృదయాలు బాధతో ఆవేదన చెందుతున్నాయి.ఇవన్నీ ఆ దేవుడు అండతో అనుకుంటే చివరికి ఆ దేవుడికే సీటుచిరిగిపోయినట్లయింది. ఈ కొంపలు ముంచడం లో ఆయన ఆశయం ఉందని అరాటపడితే ఆయన అశయమే అయాశపడి పోయి అగచాట్లు తప్పని పరిస్థితి. ఇలా ఈ తెగిన గాలిపటం ఇంకెన్ని కొంపలని కూల్చుతుందోనని కంగారు పడుతున్నారు ఇతరులు.చూడాలి ఈ కలికాలం లో ఈ కాకులు ఇంకెన్ని కానీ పనులు చేస్తాయో...

ఓ గాయపడ్డ హృదయం

3 మంగళవారం , జనవరి 14, 2025
Tuesday, January 14, 2025
ప్రజాభూమి
ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా, అనంతపురం

## సంక్రాంతి సంబరాల్లో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము



ఆత్మీయులు, స్నేహితుల పిలుపు మేరకు పశ్చిమగోదావరి జిల్లాలో సంక్రాంతి వేడుకలలో అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. సోమవారం క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. చిన్నారులకు ఎమ్మెల్యే భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు.గోదావరి జిల్లాలో సంక్రాంతి సంబరాలు పాల్గొనడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ను క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

## మోడల్ కాలనీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### -భోగి మంటల నడుమ ఆటా,పాట

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు మోడల్ కాలనీ లో బిజెపి పట్టణ అధ్యక్షురాలు, వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుల మతాలకతీతంగా సామూహిక భోగిమంటలు వేసి ఆటపాటలతో కేరింతలు కొట్టారు. ఇందులో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు విశేషంగా గోపూజతో ప్రారంభించి భోగి మంటలు అందరితో కలిసి జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలియజేశారు. భేద అభిప్రాయాలు లేకుండా ఒక పల్లె వాతావరణం లాగా పండుగను అందరితో కలిసి జరుపుకోవడం కొన్ని ఏళ్ల నుంచి వస్తున్న ఆచారంగా చెప్పారు. ఈ సందర్భంగా హిందూపురం ప్రజలతో మమేకమైన ఈ పండగ జరుపుకుంటున్నమని తెలిపారు. అనంతరం సంక్రాంతి పండుగ విశేషాలను వివరించి అందరితో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు,వెంకటేష్,చంద్రశేఖర్, హనుమంతప్ప, జగప్ప, శ్రీనివాసులు, డాలేశ్వర్, శివప్ప, రవి, మంజు, రామాంజనేయులు, మహిళలు మోర్చా భారతి, నిర్మల, నాగలక్ష్మి, శంకరమ్మ, జయంతి, ఉషా, గౌతమి,వినయ్, గణేష్, సాయి, జశ్వంత్, గణేష్, మనోహర్ పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానం లో వెలిసిన అయ్యప్ప స్వామి వారి సన్నిధానం లో నేడు సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు ఆలయ భక్తమండలి సభ్యులు తెలిపారు. స్వామివారికి ఉదయం నాలుగు గంటల నుండి విశేష అభిషేకము పంచామృతాభిషేకము రుద్ర పారాయణము బస్మాభిషేక పూజా కార్యక్రమాలు నైవేద్యము మహా మంగళహారతి మొదలగు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు కావున అయ్యప్ప భక్తా మహాశయులు దీక్షలో ఉన్న అయ్యప్ప భక్తాదులు తెల్లవారుజామున నాలుగు గంటలకు మిట్ట మల్లేశ్వర స్వామి దేవస్థానము నందు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని హరిహర సుతుడు అయ్యప్ప స్వామి వారి అనుగ్రహం పొందగలరని ఆయన కోరారు.

## నిత్య అన్నదాన పథకానికి విరాళం

ప్రజాభూమి చక్రాయపేట




గండి శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము నందు నిత్య అన్నదాన పథకానికి ప్రొద్దుటూరు వాస్తవ్యులు పంజగల రామాంజనేయులు, వీరి ధర్మపత్ని కాంతమ్మ అన్నదానమునకు రూ. 100000 రూపాయలు విరాళము ఇచ్చి ఉన్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, మాజీ దేవస్థాన చైర్మన్ కల్లూరు వెంకటస్వామి శ్రీ స్వామి వారి దర్శనము చేయించి తీర్థ ప్రసాదములు ఇవ్వడము జరిగినది.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



జిల్లా ప్రజలకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకు లకు,కార్యకర్తలకు, అభిమానులకు ఎంపీ అవినాష్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు సోమవారం తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండా లన్నారు. ముంగిట ముగ్గులతో, రంగురంగుల పతంగులతో ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో సరికొత్త కాంతిని నింపాలన్నారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు దగ్గరుండి వారితో గాలిపటాలు ఎగురు వేయించా లన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు.ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం సంక్రాంతి పండుగ పురస్కరించుకుని బొప్పరాజు బాలాజీ ఆధ్వర్యంలో 9 వ బ్లాక్ ఆర్టీసీ బస్టాండ్ వెనుక వీధిలో ముగ్గులపోటీలునిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు 21 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పోటీలో పాల్గొన్న వారిలో విజేతలకు న్యాయ నిర్ణేతలుబహుమతులు అందజేశారు. విజేతలకు ప్రైజ్ మనీ ని మొదటి బహుమతిని దుగ్గిధనలక్ష్మి2000/-రూపాయలు, రెండో బహుమతిని ఓరుగంటి సత్య తేజ 1500/- రూపాయలు, తృతీయ బహుమతిని ఆకుల నాగరాజు 1000/-, నాల్గో బహుమతిని బొప్ప రాజు బాలాజీ 500/-రూపాయలు పాల్గొన్న అందరికి కన్సోలేషన్ బహుమతి నినున్నహేమనాధ్లుఅందజేశారు.





## విద్యావేత్త గొర్తి వెంకటస్వామికి డా.సర్వేపల్లి జాతీయ అవార్డు

ప్రజాభూమి, అనంతపురము



ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు గొర్తి వెంకటస్వామికి మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు లభించింది. ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయనకు పురస్కార ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు కవి, జర్నలిస్ట్, ప్రజా కళావేదిక చైర్మన్ అరవ జయపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత్రి, శ్రీవెంకటేశ్వర వైద్యకళాశాల సర్జరీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రోజారమణి హాజరై అవార్డును అందజేశారు. అతిథులుగా ప్రముఖ సామాజిక కార్యకర్త, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, ప్రముఖ కవి, సినీ గీతరచయిత సురేంద్ర రొడ్డ పాల్గొన్నారు. మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న గొర్తి వెంకటస్వామికి ఈ సందర్భంగా దుశ్శాలువా కప్పి, ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. విడపనకల్ మండలం పాల్తూరు మెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ వెంకటస్వామి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, శ్రీవెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారుగా ఆయన పనిచేస్తున్నారు. గతంలో యాడికి మండల ఉత్తమ టీచర్ గా రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నుంచి అవార్డు పొందారు. ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని 2022 సెప్టెంబర్ లో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులమీదుగా అందుకున్నారు. ఎన్టీఆర్ శతజయంతోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీవెంకట పద్మావతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయనకు ఎన్టీఆర్ జాతీయ పురస్కారం లభించింది. తిరుపతి మాజీ ఎమ్మెల్యే ఎం. సుగుణమ్మ, తుడా మాజీ చైర్మన్ ఎం. నరసింహ యాదవ్ తదితరులు 2023 మే 9న తిరుపతి యూత్ హాస్టల్లో ఘనంగా సత్కరించారు. విద్యారంగంతో పాటు సాహిత్య, సాంస్కృతిక, కళా, సామాజిక సేవారంగాల్లో వెంకటస్వామి తన వంతు పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లల సమగ్రాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్య సంరక్షణ కోసం విశేషకృషి సాగిస్తున్నారని గుర్తుచేశారు. గొర్తి వెంకటస్వామికి డా. సర్వేపల్లి జాతీయ అవార్డు రావడం పట్ల పలువురు కవులు, టీచర్లు హర్షం వ్యక్తంచేశారు.

## సీనియర్ టిడిపి నేత మృతి

### -అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు
### -నివాళులర్పించిన పలువురు నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత జేసీ వెంకటస్వామి (71) మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను కుటుంబ సభ్యులు బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటస్వామి గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మెన్ గా బాధ్యతలు నిర్వహించి రోగులను ఆదుకునేందుకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీనికి తోడు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా వెంకటస్వామి భాగస్వాములయ్యారు. దీనికి తోడు గతంలో కాంగ్రెస్ పార్టీలో నేతగా గుర్తింపు పొంది ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుతం పట్టణ నడిబొడ్డున నిర్మిస్తున్న లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయ కోసం ఎంతో శ్రమించారు. దీనికి తోడు సాధుశెట్టి సంఘం అధ్యక్షుడిగా పేద విద్యార్థుల



విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. కాగా జేఈ వెంకటస్వామి మృతి విషయం తెలిసిన వెంటనే వి ా ం ద ా వ ు ర ం నియోజకవర్గం వివిధ రాజకీయ పార్టీలు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యులు, మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి తదితర ఆయా పార్టీల నేతలు వెంకటస్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సైతం ఫోన్ లో కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. జేఈ వెంకటస్వామి హిందూపురం మున్సిపల్ కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టి తన రాజకీయ అరంగేట్రం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో సంస్థాగత పదవులను అనుభవించి పార్టీ పురోభివృద్ధికి కృషి చేశారు. రాష్ట్ర విభజన అనంతరం వెంకటస్వామి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని ఆ పార్టీలో సీనియర్ నేతగి గుర్తింపు పొందడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ సుపరిచితులు. కాగా వెంకటస్వామి అంతిమయాత్ర సోమవారం తన ఇంటి నుండి ప్రారంభమై స్మశాన వాటిక వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధు,మిత్ర అశ్రునయనాల నడుమ కొనసాగింది.

## నేడు తెలుగు వారి విశేష పర్వదినం మకర సంక్రాంతి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుంది. ఆ తరువాత కుంభ, మీన, మేష, వృషభ, మిథున రాశులలో కొనసాగినంత కాలము ఉత్తరాయణము. శారీరక పరిశ్రమకు, పూజలకు, సాధనలకు, కృషికి అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము ఉత్తరాయనము.కర్కాటక రాశిలోకి సూర్యుడు ప్రవేశించిన దగ్గరినుండి మొదలై, ఆ తరువాతసింహ, కన్య, తుల, వృశ్చిక, ధనూరాశులలో కొనసాగినంత కాలము దక్షిణాయణము. మానసికమైన అర్చనకు,ధ్యానానికీ, యోగానికీ, దీక్షలకు ,బ్రహ్మ చర్యానికి, నియమ నిష్టలకు అనువైన, ఆవశ్యకత ఉన్న కాలము దక్షిణాయణము. పన్నెండు నెలల సంవత్సర కాలములో ఆరు నెలల దక్షిణాయణము దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయణ పుణ్య కాలము. కనుకనే ఉత్తరాయనము వరకూ ఎదురు చూసి ఉత్తరాయణము ప్రవేశించిన తర్వాత తనువును చాలించాడు మహానుభావుడైన భీష్ముడు. సంక్రాంతి" లేదా "సంక్రమణం" అంటే చేరుట అని అర్థం. జయసింహ కల్పద్రుమం అనే గ్రంథంలో "సంక్రాంతి"ని ఇలా నిర్వచించారు – తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమణేషు సంచరతః సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉత్తరః రాశౌ సంక్రమణ ప్రవేశః సంక్రాంతిః – మేషం మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి %ళ18%- సూర్యుని చలనంలో (రథయాత్రలో) ఘట్టాలు నాలుగు. అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమణాన్ని "సంక్రాంతి పండుగ"గా వ్యవహరిస్తారు. మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదలవుతుంది.

దానాదులు

ఉత్తరాయణ పుణ్యకాలమైన సంక్రాంతి రోజున చేయు ఏ దానమైన శ్రేష్టమైనదని చెప్పబడింది. ధాన్యం, ఫలాలు, విసనకర్ర, వస్త్రం, కాయగూరలు, దుంపలు, నువ్వులు, చెరకు మొదలయినవి దానం చేస్తారు. ఇవి కాక ఈ కాలమందు చేయు గోదానం వలన స్వర్గ వాసం కలుగునని విశ్వసిస్తారు.






**సంక్రాంతి** రెండవ రోజయిన సంక్రాంతి నాట పాలు పొంగించి, దానితో మిఠాయిలు తయారు చేస్తారు. దాదాపుగా అందరి ఇళ్ళలో అరిసెలు, బొబ్బట్లు, జంతికలు, చక్కినాలు, పాలతాలుకలు, సేమియాపాయసం, పరమాన్నం, పులిహోర, గారెలు మొదలయిన వంటకాలు చేసి, కొత్తబట్టలు ధరించి ఈ పండుగను ఆస్వాదిస్తారు.ఈ రోజున పితృదేవతలకు తర్పణాలు వదులుతారు. ప్రతీ సంక్రమణానికీ పితృతర్పణాలు ఇవ్వాలి కానీ, మిగిలిన పదకొండు సంక్రమణాలకు ఇవ్వకపోయినా, ఈ మకర సంక్రమణానికి మాత్రం తప్పకుండా పితృ తర్పణాలు ఇస్తారు. సంక్రాంతి రోజులలో మనము చూసే ఇంకో సుందర దృశ్యం, గంగిరెద్దులను ఆడించే గంగిరెద్దులవారు. చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి చాలా రమణీయంగా ఉంటాయి. ఆ గంగిరెద్దులు మనము ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఊపుతూ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మోకాళ్ళ మీద వంగటం వంటి విద్యలు వాటికి నేర్పిస్తారు. అయ్యగారికి దండం పెట్టు, అమ్మగారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దుల వాళ్ళు సందడి చేస్తారు. కొత్త ధాన్యము వచ్చిన సంతోషంతో మనము వారికి ధాన్యం ఇస్తాము. హరిలో రంగ హరీ అంటూ నడినెత్తిపై నుంచి నాసిక దాకా తిరుమణి పట్టెలతో, కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమనగా చిందులు త్రొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ, కోడిగుడ్డు లాంటి బోడి తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవుతాడు.

**కనుమ** :మూడవ రోజయిన కనుమ వ్యవసాయంలో తమకు ఎంతో చేదోడువాదోడు ఉన్నందుకు పశువులకు శుభాకాంక్షలు తెలుపటానికి జరుపుతారు. కొన్ని ప్రాంతాలలో కోడి పందాలు కూడా నిర్వహిస్తారు. అయితే ఆ పందాలను జీవహింసగా భావించి రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. అంతే కాదు, వనభోజనాలను కూడా ఈరోజే నిర్వహిస్తుంటారు. కనుమ నాడు మినుము తినాలనేది సామెత. దీనికి అనుగుణంగా, ఆ రోజున గారెలు, ఆవడలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ మరునాటిని ముక్కనుమ అని అంటారు. దీనికి బొమ్మల పండుగ అని పేరు. దక్షిణ భారతదేశం లోని ప్రజలు ఈ పండుగ మూడు రోజులను శ్రద్ధాసక్తులతో జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో మాత్రం ఈ పండుగలోని రెండవ రోజయిన మకర్‌సంక్రాంతి లేదా లోరీని మాత్రమే జరుపుకుంటారు.

కనుమ రోజున మాంసాహారం తినడం ఆంధ్ర దేశాన ఆనవాయితీగా వస్తుంది. మాంసాహారులు కాని వారు, గారెలతో (మినుములో మాంసకృతులు హెచ్చుగా ఉంటాయి కనుక దానిని శాకాహార మాంసంగా పరిగణించి కాబోలు) సంతృప్తి పడతారు. అలాగే కనుమ రోజున ప్రయాణాలు చెయ్యకపోవడం కూడా సాంప్రదాయం.

## మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి:

రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ సంక్రాంతి శు భాకాంక్షలు.మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలోని తెలుగు ప్రజలతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సొంత గ్రామాల మీద మమకారానికి మనమంతా ఇచ్చే గౌరవానికి సంక్రాంతి పండుగ ఒక ప్రతీక అని



ఆయన అన్నారు. భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో ఎనలేని సంక్రాంతి శోభను తీసుకువచ్చాయని, ఇంకా సంక్రాంతి.. కనుమ పండుగలను రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఎంతో సంతోషంగా జరుపుకోవాలని వైయస్ జగన్ అభిలషించారు.

## మహిళా సమైక్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




ప్రజా భూమి కుకునూరు

సిపిఐ పార్టీ శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం స్థానిక లిటిల్ స్టార్ హై స్కూల్ మైదానంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల నేతృత్వంలో పోటీలు జరిగాయి కాగా ఆవుల సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు దుర్గా ప్రసాద్ రెడ్డి సారథ్యంలో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు 83 మంది చిన్నారులు యువత మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు సంక్రాంతి పండగలో భాగంగా భోగి మంటలు పాడిపంటలు ఆకారాల ముగ్గులు పలువురుని ఆకట్టుకున్నాయి న్యాయ నిర్ణయితలుగా కుకునూర్ పంచాయతీ సర్పంచ్ రావు మీన రావి కస్తూరి వ్యవహరించారు మండల అధ్యక్షుడు మొలిశెట్టి నాగేశ్వరావు సతీమణి సుజాత జ్ఞాపకార్థం ఏడు వేల రూపాయలు విలువచేసే వెండి పట్టీలు మొదటి బహుమతిగా అలాగే పి అల్లేష్ సి హెచ్ ముక్తేశ్వరరావు 9 విలువచేసే రెండు వెండి గిన్నెలను రెండు మూడు బహుమతుల వితరణగా ఇచ్చారు కాగా గత పది సంవత్సరాల నుండి మొలిసెట్టి నాగేశ్వరావు తన సతీమణి సుజాత జ్ఞాపకార్థం సంక్రాంతి ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి ఇస్తున్నారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమానికి అతిథులుగా మహిళ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గా భవాని మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని సిపిఐ పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పోలవరం నియోజకవర్గం కార్యదర్శి కారం ధారయ్య కుక్కునూరు మండల కార్యదర్శి ఎం వెంకటాచారి జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య గిరిజన సంఘం నాయకులు వరస పాపారావు మహిళా సమాఖ్య నాయకులు కరాటం సీతామహాలక్ష్మి కొన్నే జయశ్రీ కారం కుమారి కన్సోలేషన్ బహుమతులు దాతలు ముప్పాల శివయ్య పిచుకు రాజు చిలకాల కృష్ణార్జున్ కొండ పండు పార్టీల నాయకులు రావు వినోద్ వాడపల్లి లక్ష్మణాచార్యులు తదితరులు పాల్గొన్నారు

## పెరిగిన విద్యుత్ ధరలకు నిరసనగా భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు. సిపిఎం నిరసన కార్యక్రమం.



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

పెరిగిన విద్యుత్ ధరలను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దహనం పేరిట నిరసన కార్యక్రమం చేపట్టారు. బుట్టాయగూడెం మండల పలు గ్రామాల్లో భోగి పర్వదినం సందర్భంగా నిర్వహించిన భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేసి, నిరసన తెలిపే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ధరలు పెంపుతో పాటు ఆదానీ స్మార్ట్ మీటర్లు రాష్ట్రవ్యాప్తంగా బిగింపు చేయాలని చూస్తుందని తద్వారా సామాన్య ప్రజలకి ఇచ్చే సబ్సిడీ విద్యుత్ పథకాలు ఎగిరిపోతాయనిఅన్నారు.ట్రూ అప్స్ చార్జీలు పేరుతో గతంలో ఉపయోగించిన విద్యుత్తు బిల్లులు ఇప్పుడు కట్టించుతున్నారని ఇటువంటి కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్నాయని, దీన్ని రాష్ట్రవ్యాప్తంగా వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భోగి మంటలలో విద్యుత్ బిల్లులు దహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కారం ముత్యాలరావు, ఫ్రాన్సిస్. భీమరాజు,చంద్రకళ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ గోదా, రంగనాథ స్వామి కళ్యాణం.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



స్థానిక కొత్తపేటలోని శ్రీ నందగోకుల రాధాకృష్ణ స్వామి ఆలయంలో ధనుర్మాసం, భోగి సందర్భంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహో త్సవం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈకళ్యాణ మహోత్స వానికి సోమ వారం గ్రామ పురోహితులు అనిపెద్ది రామకృష్ణ శర్మ, సందీప్ శర్మల ఆధ్వర్యంలో ఆలయాన్ని, స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ధర్మకర్తలు కూచిపూడి రామకృష్ణ, నాగమణి దంపతులచే శ్రీ గోదా, రంగనాథస్వామి లోక కళ్యాణ మహోత్సవం వేదమంత్రోక్త సహితంగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, అన్న సమారాధన జరిపించారు.

## సంప్రదాయ సిద్ధంగా భోగిమంటలతో భోగి పండుగ

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని వాడవాడల ప్రజలు సంప్రదాయ సిద్ధంగా భోగిమంటలతో భోగి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రజల తమ గృహాలను మామిడి తోరణాలతో, పూలమాలలతో, రంగురంగుల అలంకరించు కున్నారు. భోగి పండుగ సందర్భంగా సోమవారం తెల్లవారుజాము నుండి పిల్లలు, పెద్దలు వీధి వీధినా కలప మొద్దులు, భోగి పిడకలతో పెద్దపెద్ద భోగి మంటలు వేసి, భోగి పండుగను సంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు. ఇదే భోగి మంటలలో వేడినీళ్లను కూడా కాచుకుని స్నానానికి ఉపయోగించుకోవడం విశేషం. భోగి పండుగ సందర్భంగా ప్రజలు ఆలయాల్లో దైవ దర్శనం చేసుకున్నారు. సాయంత్రం వేళ చిన్నారులకు భోగిపండ్లను పోసి, వేడుకలు నిర్వహించుకున్నారు.

## నారావారిపల్లెలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్

### పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ

ప్రజాభూమి,నారావారిపల్లె:

కష్టాల్లో ఉన్నవారికి అన్ని విధాల అండగా నిలుస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. తన నారావారిపల్లె పర్యటనలో 54వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు నారావారిపల్లె వచ్చిన మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసిన ప్రజలు.. తాము ఎదుర్కొంటున్న సమస్యలు, కష్టాలపై వినతి పత్రాలు అందించారు. వైసీపీ హయాంలో తన భర్త గుర్రం ఏకాంబరాన్ని అప్పటి మంత్రి పెద్దిరెడ్డి బంధువులు హత్యచేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని పుంగనూరు నియోజకవర్గం, పులిచెర్ల మండలం, కమ్మపల్లె గ్రామపంచాయతీ, దిన్నెహరిజనవాడకు చెందిన మృతుని సతీమణి గుర్రం కోకిల మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయడంతో పాటు ఏ అండా లేని తమ కుటుంబానికి ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీనైన తాను అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని, తనకు ఇంటిస్థలం, ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని అన్నమయ్య జిల్లా కలకడ మండలం పోతువారి పల్లెకు చెందిన కె.వెంకటలక్ష్మి విజ్ఞప్తి చేశారు. అనంతపుర జిల్లా, అనంతపురం రూరల్ మండలం, పాపంపేటలోని తన ఎకరం భూమిని కోనంటి రామప్ప, కె.వెంకట చౌదరి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి బారి నుంచి తన భూమిని కాపాడాలని గొంది వెంకట సుబ్రహ్మణ్యం విన్నవించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వెలుగు సిబ్బంది సమ్మె కాలాన్ని సాధారణ సెలవుగా ప్రకటించి వేతనం మంజూరు చేయడంతో పాటు నిలిచిపోయిన వార్షిక ఇంక్రిమెంట్ అందేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెర్ప్ ఎంప్లాయిస్ జేఏసీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. వెలుగు సిబ్బంది సర్వీసును 62 ఏళ్లకు పెంచాలని, పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య సమస్యలతో మరణించిన వారి కుటుంబసభ్యులకు కారుణ్యనియామకం కింద అర్హతలను బట్టి ఉద్యోగాలు కల్పించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.

## షరా మామూలే.... ఉత్తుత్తి హెచ్చరికలే ... గ్రామ గ్రామాన బరితెగించిన బరులు.గుండాటలు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



షరా మామూలే.. సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు, గుండాటలపై పోలీసులు చేసిన హెచ్చరికలు ఉత్తుత్తి హెచ్చరికలుగానే మిగిలి పోయాయి. కోడిపందాలను నిర్వహించే వారిపై, ఆడిన వారిపై, నిర్వహణకు స్థలాలు ఇచ్చిన వారిపై, కోడిపుంజులు అమ్మిన,కొనినవారిపై, గుండాటలు నిర్వహించిన వారిపై... ఇలా పలువురుపై కేసులు పెడతామని,రెవెన్యూ, పోలీస్ అధికారులు ర్యాలీలు, ప్రచారాలు నిర్వహించి, చిట్టచివరకు చేతులు ఎత్తేసినట్లయ్యింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో మండలంలో సోమవారం బుట్టాయగూడెం, కంసాలికుంట, పైదావారి గూడెం, లక్ష్మడుగూడెం, రెడ్డి గణపవరం, బెడదనూరు, దొర మామిడి, దుద్దుకూరు, రేగులకుంట,ఇలా చెప్పుకుంటూ పోతే పలు గ్రామాలలో చిన్న పెద్ద కోడిపందాల బిర్లు, గుండాటలు దుమ్ము లేపేసాయి. భోగి పండుగ సందర్భంగా సోమవారం ఉదయం నుండి కోడిపందాల బిరులు సిద్ధం చేసుకున్న నిర్వాహకులు అధికారుల నుండి వచ్చే అనుమతుల కోసం పడిగాపులు పడుతూ కనిపించారు. సుమారు 10 గంటల సమయంలో అధికారుల నుండి మూడు రోజులకు కోడిపందాలు అనుమతులు వచ్చాయన్న సమాచారం వెలువడటంతో కోడిపందాల నిర్వాహకులు, గుండాట నిర్వాహకులు ఒక్కసారిగా చెలరేగిపోయారు. లక్షలాది రూపాయలు చేతులు మారాయి. కోడిపందాల, గుండాటల నిర్వహణతో పాటు పలుచోట్ల మద్యం అమ్మకాలు కూడా విచ్చలవిడిగా సాగించారు. మొదటి రోజుకే లక్షలాది రూపాయలు చేతులు మారడంతో మరో రెండు రోజులపాటు జరిగే కోడిపందాలు, జూద క్రీడలలో మరి ఎన్ని లక్షల రూపాయలు చేతులు మారుతాయో చూడాల్సిందే.. సంప్రదాయాల ముసుగులో ఈ అసాంఘిక కార్యకలాపాలపై ఖచ్చితమైన, కఠినమైన చర్యలు తీసుకునే తరుణం కోసం సమాజ శ్రేయోభిలాషులు ఎదురుచూస్తున్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆటల పోటీలు బహుమతులు ప్రధానం

ప్రజా భూమి కుకునూరు




సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మండవ రామ్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వారి కుమారుడు శ్యాంసుందర్ రెడ్డి సహకారంతో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరిగిన డివిజన్ స్థాయి ఆటలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం నాడు ఎంపీపీ చేబ్రోలు గీతా వాణి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై నాగేంద్రరావు న్యాయవాది మల్లెల సత్యవేణి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు ఆటల పోటీలె కాకుండా విద్యార్థులను ప్రోత్సహిస్తూ 10వ తరగతిలో మండల ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన లిటిల్ స్టార్ హై స్కూల్ విద్యార్థులు కే శృతి మండల ప్రథమ స్థానం సాధించినందుకు గాను పదివేల రూపాయలు డి మోహన్ సాయి మండల ద్వితీయ స్థానం సాధించినందుకు గాను ఐదు వేల రూపాయలు బహుమతిగా ఇచ్చారు ఆటల పోటీలోనే కాదు చదువులో కూడా ముందుండాలనే భావంతో ఈ బహుమతులు అందజేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఎంపీపీ గీతా వాణి మాట్లాడుతూ మండవ రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో మండలంలో తొమ్మిదవ యువజన ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై నాగేంద్రరావు మాట్లాడుతూ యువత కోడిపందాలు జూ ధాలు వంటి వైపు వెళ్లకుండా ఉండేందుకు మండవ శ్యామ్ సుందర్ రెడ్డి సహకారంతో ఈ ఆటల పోటీలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు భోగి పండుగ సందర్భంగా స్థానిక రామసింగారం పాఠశాల ఆవరణలో మహిళలకు ముగ్గులు పోటీలు లెమన్ అండ్ స్పూన్ మ్యూజికల్ చైర్ ఆటలను నిర్వహించారు నిర్వహించిన క్రికెట్ పోటీలలో మొదటి బహుమతి కుక్కునూరు కు చెందిన ద్వితీయ బహుమతి కొర్లకుంట ప్రశాంత్ వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి భీమునిగూడెం ద్వితీయ బహుమతి మద్దిగట్ల కబడ్డీ మొదట స్థానంలో నిలిచిన బంజరగూడెం ద్వితీయ స్థానంలో నిలిచిన నల్లకుంట షటిల్ మొదటి స్థానంలో నిలిచిన కుక్కునూరు బాబి టీం జట్లకు నగదు బహుమతులతో పాటు మెమొంట్ లు అందజేశారు మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో మొదట బహుమతి వెండి పట్టీల జత మేఘనాకు ద్వితీయ బహుమతి వెండి గిన్నె శశి ప్రియ కు తృతీయ మ్యూజికల్ చైర్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతిని ప్రధానం చేశారు మండలంలో గత సంవత్సరం 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ద్వితీయ స్థానాలలో ఉత్తీర్ణత సాధించిన లిటిల్ స్టార్ హై స్కూల్ కు చెందిన కొండపల్లి శృతి దాచుకొండ మోహన్ సాయి లకు మండల శ్యామ్ సుందర్ రెడ్డి సహకారంతో నగదు బహుమతిని అందజేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు కే నరసింహరాజు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భయ్యాని శ్రీను సిఐటి యు మండల కార్యదర్శి వై సాయికిరణ్ గిరిజన సంఘం మండల నాయకులు పట్ల లక్ష్మయ్య మహిళా సంఘ మండల నాయకులు పి సీతమ్మ వరలక్ష్మి డివైఎఫ్ఐ మండల నాయకులు పి రమేష్ పాల్గొన్నారు

## రాష్ట్ర తెలుగు ప్రజలకు మంత్రి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు....!

ప్రజాభూమి , రామచంద్రపురం.



తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్న తెలుగుజాతి ప్రజలందరికీ రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహా సంక్రాంతి పర్వదినాన ప్రజలందరి మనోవాంఛలు నెరవేరాలని, వారి కుటుంబాల్లో భోగ భాగ్యాలు, సిరి సంపదలు, ఎల్లలు లేని ఆనందం నింపాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ శుభవేళ రాష్ట్ర ప్రజలందరు, రామచంద్రపురం నియోజవర్గంలోని ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలుతో నిండి పోవాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మంత్రి సుభాష్ గారు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

## అనకాపల్లి నియోజకవర్గంలో అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ

ప్రజాభూమి జగ్గంపేట

అనకాపల్లి జిల్లా అనకాపల్లి నియోజకవర్గం తాళ్లపాలెం గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టిటిడి పాలక మండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ టిటిడి పాలక మండలి సభ్యులు కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలమృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం: టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ముగ్గురు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షలు చొప్పున 75 లక్షల రూపాయలు చెక్కులు అందించిన జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



విశాఖపట్నంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో మృతి చెందిన ముగ్గురు కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు చొప్పున 75 లక్షల రూపాయలు చెక్కులను టీటీడీ పాలకమండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, హెూం మంత్రి వంగలపూడి అనిత, మరో టీటీడీ పాలక మండలి సభ్యురాలు పనబాక లక్ష్మితో కలిసి బాధిత కుటుంబాలకు చెక్కుల అందించారు. ఈ సందర్భంగా బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తిరుమలలో తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని జరిగిన ఘటనపై చాలా విచారం వ్యక్తం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తక్షణం ఒక్కొక్క బాధ్యత కుటుంబానికి 25 లక్షల రూపాయలు చొప్పున పరిహారం ప్రకటించడంతో ఈరోజు బాధ్యత కుటుంబాలు ఇళ్లకు వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని బాధిత కుటుంబాల అందరికీ శ్రీవారి దర్శనం చేయించి వారి స్వస్థలాలకు పంపించడం జరిగిందని వారిని అన్ని విధాల ఆదుకుంటామని చనిపోయిన కుటుంబంలో ఒక్కరికి కాంట్రాక్ట్ బేసిక్ పై ఉద్యోగం కూడా కల్పించడం జరుగుతుందని టిటిడి బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు.

## వైభవంగా శ్రీరంగనాథ గోదాదేవి కల్యాణం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



శ్రీ రామగిరి లోకన్నుల పండువగా శ్రీ గోదాదేవి రంగనాథుని కళ్యాణ వేడుకలు సోమవారం అత్యంత కమనీయంగా నిర్వహించారు. మండలంలోని పరిశుద్ధ పుణ్యక్షేత్రం రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన గల శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందుగా స్వామివారిని సుందరంగా అలంకరించి మేళ తాళాలతో మంగళ వాయిద్యాలుతో గ్రామంలోని మాడవీధుల్లో ఊరేగించుకుని స్థానిక స్వామివారి కల్యాణ మండపంలో శ్రీ రంగనాథ గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యులు, సౌమిత్రీ నమ్మాలాచార్యులు వేద మంత్రాలతో, మంగళ వాయిద్యాలతో భక్తుల హర్షధ్వానాలతో అత్యంత వైభవపేతంగా నిర్వహిం చారు. స్వామి అమ్మవారి కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదా రంగనాథుని కల్యాణ విశిష్టతను అర్చకులు వివరిస్తూ జీలకర్ర బెల్లం కన్యాదానం వేడుక అత్యంత కమనీయంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు గ్రామస్తులు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక భక్తులు పాల్గొన్నారు.



# ప్రజా భూమి పత్రిక నూతన సంవత్సరక్యాలెండర్ ఆవిష్కరించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజా భూమి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఎప్పటికప్పుడు వార్తలు అందిస్తున్న ప్రజా భూమి పత్రిక ఈ సంవత్సరం ప్రజలకు మరింత చేరువ కావాలని నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసి ప్రజా చైతన్యాన్ని తీసుకురావాలని ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తెలిసే విధంగా వార్తలు ప్రచురించాలని అన్నారు. ప్రజా భూమి రిపోర్టర్ దార్లంక మాణిక్యం అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ వల్లి, సివిఆర్ రిపోర్టర్ మణికంఠ, కునపురెడ్డి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభూమి క్యాలెండర్ ను ఆవిష్కరించిన జగ్గంపేట సిఐ వై ఆర్ కె

ప్రజా భూమి జగ్గంపేట



ప్రజాభూమి క్యాలెండర్ ను కాకినాడ జిల్లా జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ చేతుల మీదుగా ఆదివారం సాయంత్రం ఆవిష్కరించడం జరిగింది. జగ్గంపేట సర్కిల్ కార్యాలయంలో వై ఆర్ కె శ్రీనివాస్ ప్రజా భూమి క్యాలెండర్లను ఆవిష్కరించి, పాఠకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రజాభూమి దినపత్రిక యాజమాన్యానికి, పాఠకులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంక్రాంతి శోభతో కళకళలాడుతున్న పల్లెలు
### ముగ్గులు పోటీలు,ఆటలు పోటీలతో సందడి

ప్రజా భూమి కోటనందూరు



కోటనందూరుమండలం .బిళ్ళనందూరులో సంక్రాతి సంబరాలు అట్టహాసంగా జరిగాయి. ముగ్గుల పోటీల్లో మహిళలు వేసిన రంగురంగుల రంగవల్లులు చూడముచ్చట గొల్పాయి. రామాలయం కమిటీ మరియు యూత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బైలపూడి శ్రీ రామ్మూర్తి,మాతిరెడ్డి బాపిరాజు,లగడు స్వామి నాయుడు,బొత్స బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## పిఠాపురం నియోజకవర్గంలో జోరుగా కోడిపందాలు గుండాటలు





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో సంక్రాంతి సంబరాలు సంధర్భంగా గొల్లప్రోలు, చేబ్రోలు మరియు పిఠాపురం టౌన్ లో సాంప్రదాయకంగా నిర్వహించిన ఎడ్లబండి పోటీలు, కోడి పెందాలు, ముగ్గులు పోటీలు ఇవ్వన్నీ కూడా పూర్వ కాలం నుండీ నిర్వహించిన వాటిని వీక్షించి, వాటిలో పాల్గోవడం జరిగింది. రైతులు ఈ ఏడాది కూడా ఎంతో ఆనందంగా కలరు, పంటలు బాగా పండాయాని సంబ రాలు చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పురుషోత్తపట్నం ద్వారా నీరు పొలాలకు పుష్కలంగా చేరి పంటలు బాగా పండాయి. కోడి పందాలు కూడా కత్తుల లేకుండా ఎక్కడికక్కడ జరుగుతున్నాయి, ప్రతీ ఒక్కరూ చట్టాన్ని గౌరవించి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ సంధర్భంగా సంక్రాంతి సంబరాలు నియోజకవర్గ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం శ్రీ సూర్య రాయ విద్య గ్రంథాలయం లో మన ఊరు మన బాధ్యత, ఆధ్వర్యంలో పిఠాపురం సూర్యరాయ గ్రంధాలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. ముగ్గుల పోటీలు పెట్టి బహుమతులు అందించడం జరిగింది మరియు చిన్నారి చేతులు ఆటపాటలతో ఆలోచించని చిన్నారులు. ఈ కార్యక్రమంలో కొండేపూడి శంకర్రావు పదో వార్డ్ కౌన్సిలర్ అల్లవరం నగేష్ రాయుడు శ్రీను అన్నపు చక్రధర్ రావు సూర్యప్రకాష్ ప్రసాద్ మాస్టారు నాలం స్వామి రామచంద్రరావు వేణు ప్రియా తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్నంటుతున్న సంక్రాంతి సంబరాలు
### విజేతలకు యినుగంటి,తుమ్మల చిన్ని బహుమతులు ప్రధానం

ప్రజా భూమి తుని



ముత్యాల ముగ్గుల పోటీలు అదుర్స్. మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొంటున్నారు ఇందులో భాగంగా యినుగంటి ఫాలోవర్స్ ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ రామాలయం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన రంగవల్లి పోటీలకు విశేష స్పందన లభించింది.పోటీలు అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ, టీడీపీ సీనియర్ నేత తుమ్మల చిన్ని హాజరై బహుమతులు ప్రధానం చేసారు ఈకార్యక్రమంలో పువ్వులు రమేష్, తుమ్మల చిన్ని, డాక్టర్ గంట్ల చిన్నారావు,మద్దుల రోజా, బండారు రాధ,కడింశెట్టి వాసవి తదితరులు పాల్గొన్నారు.

# యనమల. పుట్టా వారింట సంక్రాంతి శోభ: భోగభాగ్యాలభోగి మంటలు

ప్రజా భూమి తుని





యనమల ఇంట సంక్రాంతి శోభ.మూడురోజుల పర్వదినాల సంక్రాంతిని భోగి మంటతో శుభారంబం పలికారూ తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు విజయలక్ష్మి దంపతులు.తుని మండలం తేటగుంటలోని యనమల నివాసం వద్ద భోగభాగ్యాలు అందించే భోగి పర్వదినం సాంప్రదాయ బద్ధంగా యనమల దంపతులు భోగిమంటలు ప్రజ్వలింప గావించారు.అదేవిధంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ నివాసం వద్ద సంక్రాంతి సంబరాలు చూడ ముచ్చట గొల్పాయి.ముత్యాల ముగ్గులు తెలుగింటి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి.ఎంపీ మహేష్ యాదవ్ దంపతులు భోగిమంటలు వెలిగించారు .అనంతరం హరిదాసు సంకీర్తనలు, డూడూ బసవన్నల విన్యాసాలను తిలకించారు అదేవిధంగా ఆధ్యాత్మిక నగరం ఏవీ నగరం సంక్రాంతి శోభతో దేదీప్యమానం చోటు చేసుకుంది ఇక్కడ కొలువైన శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి స్వామి ఆలయం వద్ద వేద మంత్రాలు ఘోషించాయి .భోగి సందర్భంగా గోదాదేవి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణ కర్తలయిన యనమల రామకృష్ణుడు విజయలక్ష్మి దంపతులు వేదమంత్రోఛ్ఛారణల నడుమ గోదాదేవి కళ్యాణం నిర్వహించారు

## భారీ పిడకల దండతో భోగి మంటలు

ప్రజా భూమి జగ్గంపేట



170 అడుగుల భారీ భోగి పిడకల దండతో భోగిని జరుపుకున్న జగ్గంపేట వాసులు జగ్గంపేటలో భోగి పండుగ వేడుకలు భారతీయ ధర్మ పరిషద్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా ఘనంగా నిర్వహించారు జగ్గంపేటలోని 170 అడుగుల భోగి పిడకలతో తయారుచేసిన భారీ దండను భోగిమంటలో వేశారు...170 అడుగుల పిడకల దండ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది దీనిని భోగిమంటల్లో వేసేందుకు భారీ సంఖ్యలో స్థానికులు తో కలిసి దండను మంటలో వేశారు...

# పేదలు కడుపునిండా అన్నం తినడమే కుటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ఈవారం దాత ఇర్రిపాక టిడిపి అధ్యక్షులు జ్యోతుల నాగబాబు

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ నేతృత్వంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన స్వర్గీయ జ్యోతుల భాను జ్ఞాపకార్థం వారి కుమారుడు ఇర్రిపాక గ్రామ టిడిపి అధ్యక్షులు జ్యోతుల నాగబాబు ఆర్థిక సహాయంతో ఈవారం అన్న క్యాంటీన్ లో ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ పాలక మండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై పేదలకు భోజనం వడ్డించి కూటమి ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో పాటు అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదల ఆకలి తీరుస్తుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి, నెహ్రూ మనవడు అనీష్ నెహ్రూ, జ్యోతుల నాగబాబు కుమార్తె గౌతమి, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చినబాబు, ఇర్రిపాకనీటి సంఘం అధ్యక్షులు జ్యోతుల ఈశ్వరరావు, దాపర్తి సీతారామయ్య, వేములకొండ జోగారావు, రాయి సాయి, నండ్ల చిరంజీవి, కోనేటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ యాగం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ దంపతులు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి శివ కేశవుల ఆలయాల వద్ద ధనుర్మాసం పురస్కరించుకుని నారాయణ యాగం నెల రోజులపాటు నిర్వహించారు. ముగింపు రోజున జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, జ్యోతుల అనీష్ నెహ్రూ పాల్గొన్నారు. శివ కేశవుల కటాక్షంతో ఈ ప్రాంతమంతా పాడిపంటలతో ధన ధాన్యాలతో రాబోయే సంక్రాంతి కనుల పండుగల నిర్వహించుకోవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ధనుర్మాసం నెల రోజులు నారాయణ యాగం నిర్వహించామని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జి బసవ చిన్నబాబు, నీటి సంఘం అధ్యక్షులు జ్యోతుల ఈశ్వరరావు, ఇర్రిపాక గ్రామ టిడిపి అధ్యక్షులు జ్యోతుల నాగబాబు, కిర్లంపూడి భారతీయుడు, పాఠం శెట్టి మీసాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భోగి భాగ్యాలతో అందరికీ భోగి శుభాకాంక్షలు
### భోగి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక శివకేశ్వర ఆలయం వద్ద భోగి పండుగ వేడుకల్లో పాల్గొని భోగిమంట వెలిగించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి భాగ్యాలు అందరి ఇంట వెలుగులు నింపాలని కోరుకుంటున్నానని అందరికీ భోగి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి బస్వా చిన్నబాబు, ఇర్రిపాక నీటి సంఘం అధ్యక్షులు జ్యోతుల ఈశ్వరరావు, ఇర్రిపాక తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నాగబాబు, టిడిపి సీనియర్ నాయకులు పంతం సత్యనారాయణ, టిడిపి యువనేత జ్యోతుల సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కుక్కుటేశ్వరస్వామి అన్నదానానికి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చిన శ్రీమతి గజ్జల సావిత్రి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పాపగయ క్షేత్రంలో సోమవారం కాకినాడ వాస్తవ్యులు శ్రీమతి గజ్జల సావిత్రి శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం నిత్యన్నదానం ట్రస్ట్ కు లక్ష రూపాయలు రూ 1,00,000/-లు శాశ్వత అన్నదాన పథకమునకు విరాళం ఇచ్చి ప్రతి సంవత్సరం శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి వారి సష్ఠి రోజున కీ"శే శ్రీ గజ్జల చలపతి రావు పేరు మీద అన్నదానం జరిపించవలసిందిగా కోరి అన్నారు వారికి అన్నదాన పథకం బాండ్ అందజేసి శ్రీ స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదాలు అందజేసి దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వ హణాధికారి శ్రీకాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాతి ఆనందాల పండుగ :ఎమ్మెల్యే నానాజీ

ప్రజాభూమి, కాకినాడ రూరల్





సంక్రాతి అందరి కుటుంబాల్లో ఆనందాలు తెచ్చే పండుగ అని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు.భోగి పండుగ సందర్భంగా కాకినాడ రూరల్ లో గల బోటు క్లబ్ పార్క్ లో క్లీన్ అండ్ గ్రీన్ సొసైటీ,వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగే సంక్రాంతి సంబరాలకు ముఖ్య అతిథులు గా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ఈరోజు ఈ కార్యక్రమం ద్వారా నా చిన్న నాటి మిత్రులందరిని కలుసు కోవడం చాలా ఆనందం గా ఉందని, అందరికి సంక్రాతి శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం కోలాటం, గంగి రెద్దుల ఆట, కోడి పుంజుల తో అందరిని ఆకర్షించారు. ఈ కార్యక్రమం లో అడబాల రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

## ముగ్గులు పోటీలో బహుమతి ప్రధానం చేసిన ఎంపీ తంగిళ్ళ ఉదయ్ శ్రీనివాసులు

ప్రజాభూమి,ప్రతినిధి పిఠాపురం





కాకినాడ జిల్లా పిఠాపుర పట్నంలోజనసేన పార్టీ ఆఫీస్ వద్దసంక్రాంతి పండుగ పురస్కరించుకుని జనసేన మహిళ నాయకులు మరియు వీర మహిళలు ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేసిన కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో సూరవరపు సురేష్ చెల్లి పోయిన సతీష్ ఆ కొండ ప్రభాకరు అధిక సంఖ్యలో ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు.

ప్రజాభూమి


# మున్సిపాలిటీ రోడ్లపై ఎక్కడ చెత్త అక్కడే - పట్టించుకుని మునిసిపల్ అధికారులు




ప్రజా భూమి మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో రోడ్ల పై చెత్త ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా దర్శనిమిస్తుంది. ఈ చెత్తను రెండు మూడు రోజులు అయినా ఎత్తక పోవడంలో దుర్వాసన వెదజల్లు తోంది. దీంతో ప్రజలు రోడ్లపై నడవాలంటే ముక్కున వేలు వేసుకుని నడవాల్సిన పరిస్థితి. అంతే కాకుండా దోమల బెడద కూడా ఎక్కువై రాత్రిళ్లు కంటి పై కునుకు లేకుండా పోతుంది. దీంతో పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తలో ఎక్కువుగా ప్లాస్టిక్ కాగితాలు ఉండడంతో వాటిలోని ఆహారం కోసం పశువులు, పందులు, కుక్కలు గుంపులు చేరి, ప్రజలను ఇబ్బందులు పెడుతు న్నాయి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మార్కండేయ స్వామి దేవస్థానంలో శివముక్కోటిని పురస్కరించుకొని మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో మార్గశిర బహుళ పాడ్యమి శివముక్కోటి పురస్కరించుకొని శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలములోనే ఉదయం 3 గంలకు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము. తదుపరి 5 గం?లకు స్వామివారు నంది వాహనముపై ఉత్తర ద్వారమున భక్తులకు దర్శననిచ్చారు. ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. దర్శనార్థం విచ్చేసిన భక్తులకు విశేషంగా శంఖతీర్థం"ను అర్చకులు అందచేశారు. అనంతరం విశేషంగాస్వామివారికి అన్నాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం. స్వామివారునగరోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, ప్రధాన అర్చకులు వేలూరి ఆంజనేయ శర్మ, అర్చకులు వరుణ్ తేజ్ శర్మ సిబ్బంది. కలవలపల్లిశ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టియు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరణ ఎమ్మెల్యే కందుల




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మండలం ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతులమీదుగా క్యాలెండర్ డైరీ స్టడీ మెటీరియల్ ఆవిష్కరించడం జరిగింది. ఇందులో భాగంగా కాన్సెప్ట్ క్యాలెండర్ నందు పొందుపరిచిన పురివిపుతున్న అమరావతి, స్వర్ణాంధ్ర విజన్2047 సంబంధించిన కాన్సెప్టుముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన రీతిని కాన్సెప్ట్ రూపంలో ఎస్టీ యు వాళ్లు రూపొందించిన కాన్సెప్ట్ క్యాలెండరునుఅభినందించడమైనది అలాగే 10వ తరగతి విద్యార్థులకు రూపొందించిన స్టడీ మెటీరియల్ అందజేయడం పట్ల రాష్ట్రో ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల హక్కుల తో పాటుసమాజాన్ని మేల్కొల్పే విధంగా విద్యార్థులకు చక్కని స్టడీ మెటీరియల్ అందించడం పట్ల వారి కృషిని అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రయ్య జిల్లా కార్యదర్శి ఈ హనుమంతరావు మార్కాపురం మండల అధ్యక్షుడు టివి రమణ పెద్దారవీరు మండల శాఖ అధ్యక్షుడుపగడాలమల్లికార్జునరావు ప్రధాన కార్యదర్శి రంగా ద్విపక్ తర్లుపాడు మండలం ఎస్టియు బాధ్యులు రాజా రమేష్ బాబు రంగస్వామి రెడ్డి ఉపాధ్యాయులు నల్లబోతుల శ్రీనివాసులు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలందరికీ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

## షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పొదిలి తెలుగు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సుఖ, సంతోషలతో జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా అన్నారు. జిల్లా ప్రజలందరూ సంక్రాంతి, కనుమ పండుగలను ఇంటిల్లపాది, బంధువులు స్నేహితులు మధ్య ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నిండాలని ఆ దేవదేవుని కృపతో సిరి సంపదలు, భోగ భాగ్యాలతో, రైతుల ఇంట ధాన్యపు రాసులతో,పశుసంపదతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ప్రకాశం జిల్లా ప్రజలకు సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగువారి సంప్రదాయాలు ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురంమండలం కమ్మపల్లి లోని సంక్రాంతి పండగలలోని మొదటి రోజైన భోగి పండుగ పురస్కరించుకుని ఉదయం భోగి వేసిన అనంతరం మన సంప్రదాయాలను ఉట్టిపడేలా , గంగిరెద్దు, హరిదాసు, చెక్కభజనలు గ్రామస్తులు కలిసి చేసుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి చినబాబు మాట్లాడుతూ మన సంప్రదాయాలను మరుగున పడకూడదని ఉద్దేశంతో గ్రామ ఆడపడుచులను సంక్రాంతికి ఆహ్వానించి చిన్న పెద్ద తేడా లేకుండా అందరం కలిసి ప్రతి ఏడాది జరుపుకుంటామన్నారు. నాలుగు రోజులు కూడా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం చివరి రోజున అందరూ ఒకచోట కలిసి సహపంక్తి భోజనాలు చేయడం జరుగుతుందన్నారు. అదే అలాగే తక్కువ ఖర్చుతో నాణ్యమైన వంటలు తయారు చేసే పోటీలను మగవారికి కేటాయించడం మా ప్రత్యేకత అని చెప్పారు. సంక్రాంతి పండుగ రోజున మా ఊరి ఆడపడుచులు ఎక్కడ ఉన్నా స్వగ్రామానికి చేరుకోవడం ఒక ఆనవాయితుగా నియమించుకొని గత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నీలకంఠ చౌదరి మాట్లాడుతూ మాకు సంక్రాంతి పండగ వచ్చిందంటే సంప్రదాయాలను జరుపుకోవడం ఒక ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం మా యొక్క గ్రామానికి ఉన్న ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మపల్లి గ్రామస్తులు, మహిళలు, యువత, ఆడపడుచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మిస్ గ్లోబల్ ఏసియా 2025 విజేత" భావన రెడ్డి చిన్న తంబు"..!

**"నిక్సన్ సిమ్ అండ్ లియో రేనాల్డ్"వారి ప్రపంచ అందాల పోటీలు..**
**మలేషియాలో 40 దేశాలతో పోటీఇండియా ఘన విజయం..**
**చంద్రగిరిలో భావన రెడ్డికి ప్రజలుఘన స్వాగతం..**





ప్రజాభూమి,చంద్రగిరి:

మిస్ గ్లోబల్ ఏసియా 2025అందాల పోటీలలో చంద్రగిరి కి చెందిన భావన రెడ్డిచిన్న తంబు(ఇండియా)విజేతగా నిలిచారు. నిక్సన్ సిమ్ అండ్ లియోరెనార్డ్ వారిప్రపంచ అందాల పోటీలు40 దేశాలకు చెందిన యువతలతో జనవరి 9న మలేషియాలో నిర్వహించారు. ఈ పోటీలకు ఇండియా తరపునతిరుపతి జిల్లా, చంద్రగిరి,పాతపేట, బాలాజీ నగర్ కు చెందినప్రముఖ రియల్టర్సి. గోపికృష్ణ లక్ష్మి దంపతుల కుమార్తె 2023మిస్ ఇండియా ఐకానిక్ దివా విజేతభావన రెడ్డి చినతంబు దక్షిణ భారతదేశం నుండి ఎంపికయ్యారు. నిక్సన్ సిమ్అండ్ లియో రేనాల్డ్నిర్వహించినప్రశ్నల పరంపరలో అన్ని రౌండ్లు తనదేపైచేయిగా నిలిచినభావన రెడ్డిసభికుల హర్షాతిరేకల నడుమ యావత్ ప్రపంచం వీక్షించు చుండగా ఇండియా లో విజేతగా ప్రకటించారు. ఆ మేరకు మిస్ గ్లోబల్ఏసియా 2025కిరీటాన్ని ధరించిన భావన రెడ్డిఆనందముతో ద్రవించిన హృదయంచెమ్మగిల్లిన కంటితడినిపంటి బిగువున దాచుకొనియావత్ జాతికి ప్రపంచానికితన కీర్తిని తెలియజేస్తూ మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. యావత్ దేశం గర్వించదగ్గరీతిని భావన రెడ్డి కీర్తి కిరీటములోకలికితురాయిపొదిగిన కిరీ టాన్ని ధరించి ఆదివారం చంద్రగిరి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని ప్రజలు, స్నేహితులు,అభిమానులు ఆమెకు శుభాకాంక్షలుఅభినందనలు తెలియజేస్తూబ్యాండ్ బాజాలు,బాణ సంచపేలుళ్ల నడుమభారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. చంద్రగిరి కొత్తపేట నుండి పాతపేట వరకుఅట్టహాసముగా సాగినఈ ర్యాలీలో "మిస్ గ్లోబల్ ఏసియా 2025విజేత" మా ఊరి అమ్మాయి కావడం గర్వకారణం అంటూఆమెతో ఇంటికి చేరుకొనికేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

# పెద్ద శేష వాహనం-గజ వాహనం పై ఊరేగిన శ్రీ మూలస్థానం ఎల్లమ్మ..!

ప్రజా భూమి,చంద్రగిరి:

చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం పెద్ద శేష వాహనము పై శ్రీ లక్ష్మీ అలంకరణలో, సాయంత్రం గజవాహనముపై గజలక్ష్మి అలంకరణలో చంద్రగిరి పురవీధులలో ఊరేగారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం మొదటి రోజు భోగి సందర్భంగా అమ్మవారికి ఆలయ అర్చకులు ఉదయం సుగంధ ద్రవ్యాలతో పాటు పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు కట్టి, బంగారు ఆభరణములు, సువాసనలు వెదజల్లే పుష్పాలతో అలంకరించి, ధూప, దీప, నైవేద్యాలతో కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఉత్సవమూర్తిని వాహన మండపానికి తీసుకువచ్చి శ్రీ లక్ష్మీ అలంకరణ గావించి, పెద్ద శేష వాహనంపై అధిష్టింపజేసి,



మంగళ వాయిద్యాలు, బ్యాండ్ మేళాలు,పలకలు, మధ్య చంద్రగిరి పురవీధుల్లో ఊరేగించగా భక్తులు అడుగడుగున టెంకాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాజులు వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించిరి. వీరికి ఆలయ ఈవో కె. మమత,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించిరి. అనంతరం సాయంత్రం 6 గంటలకు ఉత్సవమూర్తినివాహన మండపమునకు తీసుకువచ్చి ,గజలక్ష్మి అలంకరణ నిర్వహించి, గజ వాహనంపై అధిష్టింపజేసి చంద్రగిరి పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమానికి కీర్తిశేషులు జి.ఎల్.రాజగోపాల్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించిరి. వీరికిఆలయ ఈవో కే.మమత, ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డితీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించిరి.



## మానవతా సేవా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి ఆధ్వర్యంలో రెడ్డి మహిళ కళాశాల లో మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల కరస్పాండెంట్, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలలో అతి ముఖ్యమైన పండగ అయిన సంక్రాంతి సంబరాలు సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కులాలకు,మతాలకు,వర్గాలకు అతీతంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలు వేల కట్టలేనివని అన్నారు. ఒకవైపు సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే మరోవైపు కల్చరల్ ప్రోగ్రామ్స్



నిర్వహించడం మానవతా స్వచ్ఛంద సంస్థకేసాధ్యమని వెంకట రెడ్డి అన్నారు. మానవ స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటక వనజాక్షి మాట్లాడుతూ తమ సంస్థ మరియు స్వతంత్ర టీవీ ఛానల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ముగ్గుల పోటీలకు మహిళల నుండి పెద్ద ఎత్తున స్పందన రావడం ఆనందంగా ఉందని అన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె అన్నారు. ముగ్గుల పోటీలలో విజేతలైన మహిళలకు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వై. చలమయ్య గుంటక చెన్నారెడ్డి, ఆ సంస్థ జిల్లా కార్యదర్శి యల్లమందరెడ్డి ల చేతులమీదుగా బహుమతులను అందజేయడం జరిగింది.



# నారావారిపల్లి నందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన,చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

ప్రజాభూమి , చంద్రగిరి

ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా నారావారి పల్లి లోని ఇద్దరు రైతులకు డ్రిప్ పరికరాలను బలరాం నాయుడు,జ్యోతి లకు అందచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. అధికారులకు సూచిస్తూ ఏపీఎంఐపి ప్రాజెక్టు కింద అర్హులైన అందరిని కవర్ చేయాలని సూచించారు.

ఇక్కడ జిల్లా ఏపీఎంఐపి అధికారి సతీష్ ఉన్నారు.

-నారావారి పల్లె నందు సుమారు రూ. 4.27 కోట్లతో నిర్మించనున్న 33/కెవి సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ కు శిలాఫలకం ఆవిష్కరించి శంఖు స్థాపన చేసిన ముఖ్యమంత్రి. ఇక్కడ సిఎండి ఏపీఎస్పీడీసీఎల్ సంతోష్ రావు ఉన్నారు. ప్రతి ఇంటికి సోలార్ ప్యానల్ ఏర్పాటుతో కవర్ చేయాలని తెలుపుతూ, అధికారులకు పలు సూచనలు చేశారు.

-జాతీయ ఉపాధి హామీ పథకం కింద నారావారి పల్లి గ్రామ పరిధిలోని మూడు సచివాలయల పరిధిలో 26 అభివృద్ధి పనులు రూ. 3.21 కోట్ల పనులకు శిలాఫలకం ఆవిష్కరించి శంఖు స్థాపన చేసిన ముఖ్యమంత్రి. ఇక్కడ పిడి డ్వామా శ్రీనివాస ప్రసాద్ ఉన్నారు.

-నారావారి పల్లె గ్రామ అభివృద్ధిలో భాగంగా ఎ.రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్టేట్ ఆఫ్ ఆర్ట్ కింద ఆదర్శవంతమైన పాఠశాలగా శ్రీసిటీ సౌజన్యంతో రూ.1.10 కోట్లతో అభివృద్ధి చేయుటకు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఐ ఎఫ్ పి ప్యానెల్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఎఐ రోబోటిక్ ల్యాబ్, క్రీడా సామాగ్రి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులకు శంఖుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

-నారావారి పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 8 అంగన్వాడి కేంద్రాలలోని అంగన్వాడీ కార్యకర్తలకు సామర్థ్య పెంపుదల కార్యక్రమాన్ని కేర్ అండ్ గ్రో సామాజిక చైతన్య ప్రతినిధుల ద్వారా తిరుపతి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు కొరకు ముఖ్యమంత్రి సమక్షంలో ఎంఓయు ల మార్పిడి చేసుకున్న స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మరియు కేర్ అండ్ గ్రో. ముఖ్యమంత్రి మాట్లాడుతూఐదేళ్ల లోపు పిల్లలకు మంచి భవిష్యత్తును అందించడానికి ఒక ప్రాజెక్టుకు ఏంఓయు ను సంతకం చేశారనీ తెలుపుతూ సదరు కేర్ అండ్ గ్రో ద్వారా కుప్పం నందు 480 సెంటర్లలో అంగన్వాడీ కార్యకర్తలకు సామర్థ్య పెంపుదల కార్యక్రమాలు నిర్వహిస్తూ, పిల్లల




మానసిక, శారీరక, విద్యా పరమైన అంశాలలో మెరుగ్గా ఫలితాలు వచ్చేలా చేపట్టిన చర్యలు,తల్లులతో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించే ఈ కార్యక్రమం కుప్పంలో మంచి ఫలితాలు ఇస్తోందని, ఇక్కడ కూడా మంచి ఫలితాలు రావాలని అన్నారు. ఇక్కడ జిల్లా మహిళ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయలక్ష్మి, కేర్ అండ్ గ్రో ఫౌండర్ డా. మేఘన ఉన్నారు.

-గ్రామీణ మహిళలు ఇంటి వద్ద నుండే కిరాణా షాపులకు వస్తువులను సరఫరా చేసి తద్వారా వారి ఆర్థిక స్థితి గతులు మార్చుకునే విధంగా సౌలభ్యం కల్పించడానికి ఈజిమార్ట్ (డిఆర్డిఏ) - వెలుగు సంస్థ మధ్య ఒప్పంద సంతకం చేసి ఎంఓయు లు మార్పిడి చేసుకోవడం జరిగింది... ఇందులో డిఆర్డిఏ వెలుగు పీడీ శోభన్ బాబు ఈజీమార్ట్ ఫౌండర్ అండ్ సీఈఓ వెంకట్ నల్లపాటి ఉన్నారు.

-నారా వారి పల్లి సమీపంలోని 5 గ్రామాల 200 మంది మామిడి రైతులతో ఎఫ్ పి ఓ ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ పత్రాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది. ప్రభుత్వ స్కీంల వినియోగంతో ఇన్ఫ్రాస్ట్రక్చర్, మార్కెటింగ్ అనుసంధానంతో బిగ్ బాస్కెట్, రిలయన్స్, ప్రాసెసింగ్ యూనిట్లకు నేరుగా మార్కెటింగ్ చేసుకోవడం వలన మధ్యవర్తులు లేకుండా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసుకుని ప్రైమరీ ప్యాకింగ్ అండ్ గ్రేడింగ్ చేసుకుని నేరుగా వారు అమ్ముకునేందుకు ఈ ఎఫ్పీఓ ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవాలని సిఎం తెలిపారు.. ఇక్కడ ఎస్ పి ఓ లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి ఉన్నారు.

ఎస్సీ డ్వాక్రా సంఘాల మహిళలకు డి ఆర్ డి ఏ - వెలుగు మరియు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నారావారిపల్లి నుండి సి.రామాపురం గ్రామాలలోని మహిళలకు 15 %వ% - ఆటోలు ఒక లక్ష యాభై వేలు సబ్సిడీతో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించారు. %వ%- ఆటోల ద్వారా నెలకు 12,000 రూపాయల పెట్రోల్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ హితంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి ఉన్నారు.




ప్రజాభూమి



## ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు 10000 ఆర్ధిక సాయం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవల ప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు కల్లూరు ఆంజనేయులు రెడ్డి ఎక్స్ ఆర్మీ (రామిరెడ్డి పల్లి) తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా కల్లూరు ఆంజనేయులు రెడ్డి కి ఉయ్యాల వాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశా రు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు.ఇంతవరకు పులివెం దులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో రెడ్డి కమ్యూనిటీ నాయకులు రాష్ట్ర అధ్య క్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి,ఎద్దుల మారుతి మోహన్ రెడ్డి, రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాదక్ వల్లి దర్గా ఉరుసు ఉత్సవం

### ఊరుసు మహొత్సవంలో పాల్గొన్న బత్యాల చంగల్ రాయుడు





ప్రజాభూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట చెరువులో వెలిసిన "శ్రీశ్రీశ్రీ సయ్యద్ సాధక వల్లి సాహెబ్" ఉరుసు మహొత్సవానికి టిడిపి నేత మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ షేక్ జిలాని బాషా ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి "చాదర్" సమర్పించి సాదక్ వలి సాహెబ్ వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ బత్యాల చంగల్ రాయుడు .ఈ సందర్భంగా విచ్చేసిన బత్యాల గారికి మైనార్టీ కుటుంబసభ్యులు బాణసంచా పేలుస్తూ పూలు చల్లుతూ శాలువాలు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ జిలాని భాష, ఉన్నం కిరణ్ స్వామి, షేక్ అమనుల్లా,మామిళ్ళ ఈశ్వరయ్య, రేవిళ్ళ బాలమునయ్య,షేక్ బాదుల్లా, హరి రాయల్,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి గా ఎన్నికైనా సాకం నిలవర్ధన్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి గా సాకం నిలవర్ధన్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు ఆయనకు వైసిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలి పారు.పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామానికి చెందిన సాకం నీలవర్ధన్ రెడ్డి వైసిపి లో కీలక నాయకుడిగా వ్యవహరిస్తూ గతంలో వైసిపి సోషల్ మీడియా సింహాద్రిపురం మండల ఇన్చార్జి గా నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ గా ఉన్నారు.గతంలో 2019 ,2024 ఎన్నికల్లో కీలకం గా పనిచేసిన నీలవర్ధన్ రెడ్డి. వైసిపి అధిష్టానం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టా నం నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైఎస్ జగ న్మోహన్ రెడ్డి , కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి , నియోజవర్గ ఇన్చార్జి వైయస్ భాస్కర్ రెడ్డి , వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి , సింహాద్రి మండల అధ్యక్షుడు శ్రీకాంత్ లకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## ప్రొద్దుటూరులో జనసేన పార్టీకి తొలి అడుగు పడింది

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ప్రొద్దుటూరులో జనసేన పార్టీకి తొలి అడుగు పడిందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తెలిపారు. ప్రొద్దుటూరు 18వ వార్డు కౌన్సిలర్ ఎల్లాల మహ్మద్ గౌస్, ఆయన సోదరుడు, మాజీ కౌన్సిలర్ ఎల్లాల మహ్మద్ రఫీ, కాంగ్రెస్ నాయకులు రమేష్, మైనార్టీ నాయకులు స్థానిక జిన్నా రోడ్డు లో ఆయన, జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కో- ఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్, ప్రొద్దుటూరు పిఓసి పత్తి శివ కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన తీర్థం పుచ్చుకొన్నారు. వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ ప్రజాదరణ కలిగిన కౌన్సిలర్ ఎల్లాల మహ్మద్ గౌస్ తమ పార్టీ సిద్దాంతాలు నడిచి, తమతో కలిసి నడిచేందుకు తమ పార్టీలో చేరడం ఆనందకరమన్నారు. అనంతరం జిల్లా ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా పార్టీలో చేరిన వ్యక్తులకు స్వాగతం పలుకుతూ, జనసేన పార్టీ బలోపేతం కోసం అన్నివిధాలుగా కష్టపడి మీ అందరికీ అండగా ఉంటానని పార్టీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి రాష్ట్రానికి మంచి భవిష్యత్తు పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమని విశ్వసించి జనసేన పార్టీలో చేరుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జన సైనికులు జీలాన్ బాషా, మంచాల సంజీవ రాయుడు, రామారావు, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్, సోయాబ్, రామజీ ప్రసాద్, సుంకర మురళీ, అశోక్, సహదేవ్, చోటు, విజయ్, సిద్ధిక్, కిరణ్, జనసేన పార్టీ కడప నగర అధ్యక్షులు బోరెడ్డి నాగేంద్ర, పొలిటికల్ సెక్రటరీ ఫ్రాన్సిస్ మరియు అజయ్ వర్మ, ఆలీ మరియు కడప జిల్లా నియోజకవర్గాల పిఓసీలు మరియు వీర మహిళలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు జన సైనికులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా భోగి పండుగ

### - పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద భోగి మంటలు కార్యక్రమం లో జనసేన పార్టీ పులి వెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు డా దాసరి రవిశంకర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భోగి మంటలు వెలిగించి అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు భోగ భాగ్యాలతో , సిరిసంపదలతో వర్ధిల్లాలని, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు అంతే కాకుండా ప్రజలకు కనుమ, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వినోద్ కుమార్ రాజు, జనసేన కార్యకర్తలు నాగ మల్లికార్జున, శివకృష్ణ, మహబూబ్ బాషా, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నిబద్ధతతో పూర్తి చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ప్రొద్దుటూరు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నిబద్ధతతో పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన నివాసంలో విలేఖరుల సమా వేశంలో మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యే గా పెన్నానది ఓవర్ బ్రిడ్జ్, బస్టాండ్ ఆధునీకరణ, పైప్ లైన్ ఆధునీకరణ, కాల్వల ఆధునీకరణ, మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండేవని గుర్తు చేశారు. వీటిలో బస్టాండ్ ఆధునీకరణ, పెన్నానది ఓవర్ బ్రిడ్జ్ దాదాపు పూర్తయిందని వివరించారు. అయితే ప్రభుత్వాలు మారిన సమయంలో గత ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పనులలో 20శాతం కన్నా తక్కువ పూర్తయిన పనులను నిలిపివేస్తారని, కానీ వాటిలో అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రజాయోపగమైన పనులను ముఖ్యమంత్రి తో మాట్లాడి పూర్తి చేసే అవకాశం ఉందని, తాను గతంలో అమృత్ పథకాన్ని అదేవిధంగా పూర్తి చేశానని వివరించారు. అమృత్ పథకం 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో ఆమోదించబడి, 10 శాతం మాత్రమే పూర్తి చేయబడిందని, ఆ తర్వాత తాను తమ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ కు ఆ పథకం ఆవశ్యకత ను వివరించి పూర్తి చేయించానని వివరించారు. కావున అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మార్కెట్ ఆధునీకరణ, పైప్ లైన్, కాల్వల ఆధునీకరణ వంటి పనులను పూర్తి చేయించాలని సూచించారు. మార్కెట్ పనుల విషయం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల నుండి వచ్చే పన్నుల ద్వారా పూర్తి చేయాలని తెలిపారని తెలిసిందని ఇది సరైన విధానం కాదన్నారు. కాల్వల ఆధునీకరణ, పైప్ లైన్ ఆధునీకరణ గత ప్రభుత్వం కన్నా మెరుగైన విధానంలో చేసేందుకు మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే డిపిఆర్ కోరారని, అంచనా వ్యయం పెరిగితే డిపిఆర్ కు కూడా ప్రజాధనం వృదా అవుతుందని వివరించారు మున్సిపల్ నిధులు ప్రస్తుతం శూన్యమని, గత ప్రభుత్వంలో తాము మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేశామని, అమృత్ పథకం కోసం ఖర్చు చేశామని తెలిపారు. ప్రజలు 100 శాతం పన్నులు చెలిస్తే వార్షిక ఆదాయం 45 నుండి 50 కోట్ల వరకు వుంటుందని, నిర్వహణా ఖర్చులు, అమృత్ పథకం కోసం చేసిన అప్పులకు వడ్డి చెల్లించేందుకు ప్రతినెలా దాదాపు 2.5 కోట్ల మేర ఖర్చవుతుందని, కానీ పన్నులు 70 శాతమే చెల్లిస్తే మిగులు ఆదాయం వుండదని వివరించారు. కావున ఈ మున్సిపాలిటీ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రద్ధ వహించాలని, అదే విధంగా ప్రజలు 100 శాతం పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసిం హారెడ్డి, వైసిపి మండలాధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్ ఖాజామొహిద్దీన్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, జయంతి, నాగేంద్ర, పాతకోట ముని వంశీధర్ రెడ్డి, పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు





తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినం మూడు రోజులలో మొదటి రోజు భోగి పర్వదినం సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలోని వైష్ణవాలయాలలో భక్తి శ్రద్ధలతో గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజు నిర్వహించే తిరుప్పావై కీర్తనలతో పాటు సోమవారం భోగి నాడు కళ్యాణోత్సవం నిర్వహించారు. పట్టణంలోని బొల్లవరం లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, హెూమస్పేట, మైదుకూరు రోడ్డు లోని పాండురంగ స్వామి ఆలయం, శివాలయం వీధిలోని శ్రీకృష్ణాలయం, పాతమార్కెట్ లోని శ్రీమహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయం, లలితా దేవి, రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారు జాము నుండే ఆలయ మూలనిరాట్టులకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక పై లోకకళ్యాణార్థం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బొల్లవరం లోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో, హెూమస్పేట లోని పాండురంగ స్వామి ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## అగస్త్యేశ్వరాలయంలో హెూమాదులు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో పుష్య పూర్ణిమ, ఆరుద్ర నక్షత్రం, భోగి పండుగ ఒకేసారి రావడంతో సోమవారం విశేషంగా సూర్యోదయానికి ముందునుంచే స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చనలు ఉదయ ఆరు గంటలకు విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ, చండీ మహా హెూమములు, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు ఆలయ ఈవో కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు మరియు వేద పాఠశాల గురువు, శిష్య బృందం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు వచ్చి స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకొన్నారు.

## శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని శిల్పారా మంలో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా సోమ వారం ప్రారంభమయ్యాయి.సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగి పండుగ రోజు కూరగాయల యన్. నాగేంద్ర ప్రసాద్, ఎన్ వెజిటబుల్ మార్కెట్, పులి వెందుల వారి సహకారంతో ప్రముఖ ఇంద్రజాల మాంత్రికుడు శ్రీ ఉపేంద్ర గారిచే ఇంద్రజాల ప్రదర్శన ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శన లో గొడుగు మాయం చేయడం, మెడలోపలికి కత్తి దింపడం, కోడిగుడ్లు నోట్లు, చెవిలో నుంచి తీయ డం, బ్లేడ్స్ మింగి దారంతో లాగడం, డబ్బాలో వాటర్ పోసి ఫ్లవర్స్ తీయడం, రిబ్బన్లు తీయడం, చేంజింగ్ బ్యాగ్ తో హాస్యం ప్రదర్శించడం తదితర ఐటమ్స్ తో ప్రేక్షకులను అలరించారు. సాయంత్రం భోగిమంటల్లో చెట్టు బెరడులు, పాత కలప వేసే. ఆవు పేడతో చేసిన పిడకలను భోగి దండలుగా గుచ్చి ఈ భోగి మంటల్లో వేసి ఘనంగా భోగి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కూరగాయల నాగేంద్ర ప్రసాద్, పరిపాలన అధికారి బి. సుధాకర్, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణం : ఘనంగా ముగిసిన ధనుర్మాస వేడుకలు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో సోమవారం శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా ముగిశాయి. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీకృష్ణ , గోదాదేవిల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు శ్రీరంగనాథ స్వామి వారి ఆలయంలో శ్రీరంగనాథ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక గోదాదేవి ఆలయంలో శ్రీకృష్ణ గోదాదేవిల కళ్యాణాన్ని శాస్త్ర యుక్తంగా మేలతాళాల మధ్య వైభవ వేద సాంప్రదాయాల ప్రకారం నిర్వహించారు.శ్రీ రంగనాథ దేవస్థానం చైర్మన్ చింతకుంట సుధాకర్ రెడ్డి ,ఈవో కొట్టే వెంకటరమణ తదితరులు ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా ఉండి కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కావించారు. ఈ కళ్యాణోత్సవంలో ఉభయ ధారులు శ్రీనివాసులు ,మంజుల దంపతులు- తిరుపాలు, సుబ్బమ్మ దంపతులు పాల్గొన్నారు. అలాగే కార్యక్రమంలో చల్లా చంద్రశేఖర్, చిలకా గోపాల్ రెడ్డి శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు పలువురు పంతులు పాల్గొన్నారు.



## క్రీడలతోనే మానసిక ఉల్లాసం మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్

### సెటిల్ టోర్నమెంట్స్ విజేతలకు బహుమతులు అందజేసిన డిఎస్పీ రాజేంద్రప్రసాద్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



యువత చెడు వ్యసనాలతో పెడ త్రోవ పట్టకుండా వారిలోమానసిక ఉల్లాసాన్నీ నింపి,సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దేదుకు పోలీసుశాఖ క్రీడాపోటీలవైపు దృష్టి మరలింప చేస్తోందని మైదుకూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారుకడప జిల్లా పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని పోలీసుల ఆధ్వర్యంలో మెగా షటిల్ టోర్నమెంట్ ను మైదు కూరు డిఎస్పీ రాజేంద్రప్రసాద్ సార ధ్యంలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ డి. శ్రీనివాసులు,సబ్ ఇన్ స్పెక్టర్ ఆర్. వి. కొండారెడ్డిలు ప్రారంభించారు. రెండురోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్ లో గెలిచిన విజేతలకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు.ప్రథమ బహుమతి 10116రూపాయలు నగదు,మెమెం టోలను రాజా,నారాయణ లకు, ద్వితీయ బహుమతి 7116 రూపా యల నగదు, మేమేంటోలను నజీర్ తృతీయబహుమతిగా5116రూపా యల నగదు,నాలుగో బహుమతి 3116 రూపాయల నగదు ను అంద చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆడడం ద్వారా శారీరకంగా మానసికంగాను ఉండేందుకు ఎంతో దోహదపడు తుందన్నారు.ప్రతి ఒక్కరు ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి ఎదుర్కొంటు న్నామని ఆ ఒత్తిడిని తగ్గించేందుకు రోజులో కొంత సమయాన్ని క్రీడలు ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలోపోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కాంతి లేని సంక్రాంతి.....!!-సామాన్యులపై ధరల దరువు

**-ఆకాశాన్నంటిన నిత్యావసరాలు, కూరగాయలు**
**-మధ్య తరగతి కుటుంబాలు కనబడని పండుగ క్రాంతి**
**-ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు పల్లెటూళ్లలో పండుగ వాతావరణం మొదలవుతుంది. ఈ పండుగ వేళ పట్టణాల్లో ఉండే వారంతా సొంతుళ్ళకు వెళ్లి కుటుంబ సభ్యులతో పాటు చిన్ననాటి మిత్రులతో కలిసి ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో పండుగను ఎంతో వైభవంగా జరుప ుకుంటారు. సంక్రాంతి వస్తుందంటే చాలు రంగురంగుల ముగ్గులు, వాటి మధ్యలో గొబ్బిళ్ళు, కొత్త అల్లుళ్ళు, పిండి వంటలతో ప్రతి ఒక్కరి ఇల్లు పండుగ శోభతో వెలిగి పోతుంది. ఈ పండుగ హరిదాసు కీర్తనలు, గాలి పటాలు, బసవన్న చిందులు, భోగి మంటలతో సంక్రాంతి పండుగ ప్రారంభం అవుతుంది. మూడు రోజులపాటు ఎంతో వైభవంగా జరుపుకునే ఈ పండుగ ధరల దరువుతో క్రాంతి లేని సంక్రాంతిగా కనిపిస్తోంది.

రోజు రోజుకు నిత్యావసర ధరలతో పాటు కూరగాయల ధరలు సైతం ఆకాశాన్ని అంటుతుండడం, దీనికి తోడు నెల ప్రారంభంలోనే ఈ పండుగ రావడం, ఇదే సమయంలో విద్యుత్ బిల్లులు రావడం వాటిని తీసుకున్న పేద, సామాన్య, మధ్యతరగతి, నిరుపేద కుటుంబాలు షాక్ కు గురి కావడంతో పాటు పండుగకు దూరమవుతున్నారు. ముఖ్యంగా ధరల నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండుగ అంటే కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకొంటారు. నగర, పట్టణ ప్రాంతాలలో నివసించేవారు కూడా సొంత గ్రామాలకు వచ్చి అక్కడ నాలుగు రోజులపాటు బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగలు జరుపుకుంటారు. ముఖ్యంగా సుదూర ప్రాంతాలలో ఉద్యోగ, ఉపాధి కోసం వెళ్ళిన వారు సైతం సంక్రాంతికి గ్రామాలకు వచ్చి పండుగను జరుపు కోవాలని భావిస్తారు. ఈ పండుగలను దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు అమాంతంగా కృత్రిమ కొరత సృష్టించి



నిత్యావసరాల ధరలను ఒక్కసారిగా పెంచేసి సామాన్యులను దోచుకుంటున్నారు.

**పెరిగినకూరగాయల ధరలు**

పండుగ పూట పేద, మధ్య తరగతి, సామాన్య కుటుంబాలు పండుగ పూట పిండి వంటలతో పాటు మంచి కూరలు తిందాం అన్నా నిత్యావసరాల సరుకుల బాటలోని కూరగాయల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. , వీటితోపాటు ఆకుకూరల ధరలు సైతం ఇదేవిధంగానే అమాంతంగా పెరిగాయి.

**పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు,**

కూరగాయల ధరల బాటలోనే నిత్యావసర సరుకుల ధరలు సైతం భారీగా పెరిగాయి. ప్రతి నిత్యవసర సరుకుల ధరలు సైతం అమాంతంగా పెరిగిపోయాయి. ఇకపోతే గ్యాస్ ధర, వంట నూనెలు కూడా అమాంతంగా పెరిగిపోయాయి. సంక్రాంతి పండుగ అంటేనే ఇళ్లల్లో వంటకాలతో ప్రారంభం అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో పిండివంటలు చేసుకొని ఇంటిల్లపాది ఆనందంగా నిర్వహించుకునేందుకు ఉత్సాహం చూపుతారు. అలాంటి పిండి వంటలు చేసుకొనేలా ఈ పండుగ కనిపించడం లేదు. ధరలు పెరగడంతో ప్రత్యేక దుకాణాల్లో విక్రయిస్తున్న పదార్థాలను కొనుక్కొని వచ్చి పండుగ జరుపుకోవాల్సిన దుస్థితి నెలకొంది. పూలు, పండ్లు, మిఠాయిలు, బట్టల ధరలు కూడా ఒక్కసారిగా వ్యాపారులు అమాంతంగా పెంచి సామాన్యులకు అందుబాటులో లేకుండా చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే పండుగ కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులను ప్రైవేటు వాహనాల వారు ఎక్కువ రేట్లు పెంచి దోచుకోవడం పరిపాటిగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,



ప్రజాప్రతినిధులు స్పందించి ధరలు నియంత్రించి, సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

**ధరలు అమాంతంగా పెంచేశారు**
**- సుమంగళి గృహిణి హిందూపురం**



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంటికి బంధువులు వస్తూ ఉంటారు, ఇది అదునుగా భావించి వ్యాపారులు నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు అధిక రేట్లకు అమ్ముతున్నారు పండుగకు సరుకులు కొనాలంటే భయమేస్తోంది. గతంలో సంక్రాంతి పండుగకు చంద్రన్న కానుక ఇచ్చేవారు, కూటమి ప్రభుత్వం వచ్చినా కూడా చంద్రన్న కానుక ఇవ్వకపోవడం బాధాకరం.

**ధరల నియంత్రణ చేపట్టాలి**
**- ఈ.ఎస్.వెంకటేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి**



పండుగ సమయాల్లో నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు మార్కెట్లలో అధిక రేట్లకు అమ్ముతున్నారు. అధికారులు పండుగ సమయాల్లో ప్రత్యేక చొరవ తీసుకుని ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ధరలు సామాన్యులకు అందుబాటులో ఉంటే అందరూ పండుగలను ఆనందంగా జరుపుకుంటారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# తాడిపత్రి ప్రాంతంలో ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**- తాడిపత్రిలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి, శ్రీ చింతల వెంకటరమణ స్వామి వార్లను దర్శించుకున్న డైరెక్టర్, కలెక్టర్లు**
**- తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం తనిఖీ.. చుక్కలూరు వద్దనున్న సిద్ధార్థ కోల్డ్ స్టోరేజ్ పరిశీలన..**
**- పుట్లూరు మండలం ఏ.కొండాపురం గ్రామం వద్ద దానిమ్మ, చామంతి తోటలను పరిశీలన**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి శ్రీరామ్ తరణికంటి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. విస్తృతంగా పర్యటించారు. సోమవారం తాడిపత్రి పట్టణంలోని ప్రాచీన ఆలయమైన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని వారు, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు సందర్శించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికగా, అనంతరం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారికి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాడిపత్రి పట్టణంలోని ప్రసిద్ద శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత, చరిత్ర గురించి వారికి ఆలయ అర్చకులు తెలియజేసి, తీర్థప్రసాదాలు అందించారు. ఆ తరువాత తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని వారు తనిఖీ చేశారు. మున్సిపల్ చైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి, తదితరులతో పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి తాడిపత్రి మండలంలోని చుక్కలూరు గ్రామం వద్దనున్న సిద్ధార్థ కోల్డ్ స్టోరేజ్ ని వారు పరిశీలించారు. కోల్డ్ స్టోరేజ్ లో ఫ్రూట్ కేర్ యాక్టివిటీ జరుగుతుండడంతో రైతులకు కంపెనీ ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తోంది, బనానా హార్వెస్టింగ్, ప్రీ కూలింగ్ యూనిట్ లో స్టోరేజ్, ఎగుమతికి సంబంధించి, లాజిస్టిక్స్, తదితర వివరాలు వారు అడిగి తెలుసుకున్నారు.

కొండాపురం వద్ద తోటల పరిశీలన

పుట్లూరు మండలం ఏ.కొండాపురం గ్రామం వద్ద దానిమ్మ తోటలను ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దానిమ్మ పంట సాగు, డ్రిప్ సౌకర్యం, ఎంత ఖర్చయింది, ఎంత ఖాళీతో చెట్లను నాటుకున్నారు, ఖర్చు, ఆదాయం, తదితర వివరాలను రైతులతో ఆరా తీశారు. రైతు పద్మావతికి చెందిన దానిమ్మ తోటలో కుమారుడు మోహన్ దానిమ్మ పంట సాగు, ఇతర వివరాలను వారికి తెలియజేశారు. అనంతరం ఏ.కొండాపురం వద్ద చామంతి తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ పంట సాగు, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ముచ్చుకోట గ్రామం వద్ద బనానా ప్యాకింగ్, ఎగుమతి, గ్రేడింగ్, వాషింగ్ చేసే యూనిట్ ని తనిఖీ చేసి పలు వివరాలు రైతులతో ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీడీ రఘునాథరెడ్డి, ఉద్యాన శాఖ అధికారి పల్లవి, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆదాని కి లాభం చేకూర్చేందుకే ప్రజలపై భారం

**-విద్యుత్ బిల్లులు దగ్ధం చేసిన సిఐటియు నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్త అదానికి లబ్ధి చేకూర్చేందుకే ప్రజలపై లేనిపోని భారాల మోపుతోందని సిపిఎం జిల్లా నాయకులు, సిఐటియ జిల్లా అధ్యక్షులు జడ్.పి. శ్రీనివాసులు విమర్శించారు. విద్యుత్ ఛార్జీల పెంపు ను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఎం, సిఐటియు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం భోగి సందర్భంగా అంద్కర్ సర్కిల్ లో విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో వేసి దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలపై భారాలను మోపే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం తరహాలో ఆర్థిక నేరస్థుడైన ఆదానితో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లాభాలేమో అదానికి, భారాలేమో ప్రజలకా అంటూ నినాదాలు చేశారు. అనంతరం జడ్.పి. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఒకవైపు రాష్ట్రంలో ప్రజలకు ఉపాధి లేక తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలో దిక్కుతోచని స్థితిలో ప్రజలు ఉన్నారన్నారు. అలాంటి ప్రజానీకానికి ఉపాధి అవకా శాలను కల్పించాల్సిన ప్రభుత్వం, ఈ దిశగా చర్యలు తీసుకోవడంలో విఫలం అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీలు భారాన్ని ప్రజలపై మోపుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలక్ట్రిసిటీ రెగ్యులేటర్ కమిషన్ పేరుతో రూ.15 వేల కోట్ల విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. వచ్చే మార్చి నుండి మరో రూ.14 వేల కోట్ల భారం వేయడానికి, సిద్ధపడుతుందన్నారు. విద్యుత్ భారాలకు గత ప్రభుత్వం కారణమైతే ఎందుకు సెకి ఒప్పందం రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగులగొట్టండని మంత్రి నారా లోకేష్ ప్రజలకు పిలుపునిచ్చి ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే స్మార్ట్ మనీ టర్లు బిగించడం ఎంత వరకు న్యాయమన్నారు. అదాని కంపెనీ లాభాల కోసం ప్రజలను బలిపెట్టే విధానాలను ఉపసంహరించుకోవాలన్నారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా అప్పటి ప్రతి పక్షం, ప్రస్తుత అధికార టిడిపి నాయకులు బాదుడే.. బాదుడు అంటూ ఆందోళనలు చేపట్టారని, అధికారంలో వస్తే తాము విద్యుత్ చార్జీలను పెంచబోమని, అవసరమైతే తగ్గిస్తామని పేరు కొనడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన వెంటనే బాదుడే.. బాదుడు అంటూ అమాంతంగా విద్యుత్ చార్జీలను పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ఆదానితో కుదుర్చుకున్న స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలను, రైతులను, కార్మికులను కలుపుకొని రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సదాశివరెడ్డి, సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, కో కన్వీనర్ రామకృష్ణ. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ. సిఐటియు పట్టణ కమిటీ నాయకులు మల్లికార్జున, జగదీష్, చంద్ర, ఆనంద్, ప్రికార్డు బి యూనియన్ సిఐటియు నాయకులు శివ శంకర్, శ్రీధర్, అంజి, రమేష్, వెంకటేష్ రెడ్డి, ఆదినారాయణ పాల్గొన్నారు.

# కెవిపిఎస్ డైరీ ఆవిష్కరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని అప్ గ్రేడ్ స్టేషన్ లో సిఐ ఆంజినేయులు చేతుల మీదుగా సోమవారం కుల వివక్ష పోరాట సమితి ( కెవిపిఎస్) 2025 డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ ఆంజినేయులు మాట్లాడుతూ, డైరీలో అంబేద్కర్, పూలే, సావిత్రి బాయి పూలే, బాబు జగజ్జీవన్ రావు జీవిత చరిత్రలతో పాటు జస్టిస్ పున్నయ్య కమిషన్ పొందు పరచిన 28 జిఓలతో పాటు సమాచార హక్కు చట్టం గురించి వివరిస్తూ ముద్రించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, కె విపిఎస్ నాయకులు గోపాలకృష్ణ, గోపాల్, రాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన అనంతపురం ఎంపీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న భారీ అభయాంజనేయ స్వామి విగ్రహ పనులను సోమవారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు పనులు, విగ్రహాన్ని మలిచే పనులు ఎంతవరకు వచ్చాయి అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న విగ్రహ శిల్పి అశోక్ గుడియార్ ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. అలాగే దృఢ సంకల్పంతో నిలబడి విగ్రహం కోసం పనిచేస్తున్న ట్రస్ట్ బోర్డు చైర్మన్ వైసి చంద్రశేఖర్ ను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా అంబికా మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో భారీ విగ్రహం ఏర్పాటుకు దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడం గర్వకారణమన్నారు. విగ్రహ ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ వైస్ చైర్మన్ రాయల్ గోపాల్, కమిటీ సభ్యులు గాన కిషోర్, శివ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పండుగ భోగభాగ్యాలు తీసుకురావాలి

**- అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సంక్రాంతి శుభాకాంక్షలు**
**- సంక్రాంతి ప్రతి ఇంట కొత్త వెలుగులు తీసుకొస్తాయని ఆకాంక్ష**

ప్రజాభూమి, అనంతపురము



సంక్రాంతి పండుగ ప్రజలందరికీ భోగభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర, నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అని, ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాలని కోరుకున్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని అభిలషించారు. సంక్రాంతి పండుగను మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు సంక్రాంతి పండుగను పొంగలి, పిండివంటలతో, పితృ దేవతలు, దేవుళ్ల పూజలతో, మూడవ రోజు కనుమ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో నిర్వహించు కోవాలన్నారు. రైతుల జీవితాల్లో నిత్య సంక్రాంతులను కొనసాగించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో వచ్చే సంక్రాంతికి రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. అర్బన్ నియోజకవర్గంలోని ప్రతి ఇంటా ఈ పండుగ వెలుగులు నింపే విధంగా దేవున్ని ప్రార్థిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీ గోదారంగనాథ తిరుకల్యాణం

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ పాతఊరు శ్రీసూర్య చంద్ర అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం శ్రీలక్ష్మీ గోదారంగనాథ స్వాముల తిరుకల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేకుజామున్ని శ్రీఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి సుప్రభాత సేవ, నవకలశ స్నాపనం, ఆరాధన, పుష్ప, తులసి, సింధురార్చనల తోపాటు తోమాల సేవ, శాతమురై, మహా మంగళ నీరాజనం నిర్వహించారు. అనంతరం శ్రీమన్నారాయణకు నిత్య పూజతోపాటు ప్రత్యేక పూజలు చేసి స్వస్తిపుణ్యా వచనం, యజ్ఞోపవీతధారణ, వస్త్ర సమర్పణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, గుడజీరకం, మాంగల్య పూజ, మాంగల్యా ధారణ, అక్షితారోహణం, బ్రహ్మ గంధి, మాల మార్పిడి ఉత్సవం, వేదాశీర్వచనం జరిగినది. కళ్యాణం తిలకించేందుకు పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు దర్శన భాగ్యం ఆలయ కమిటీ కల్పించింది.

## ప్రెస్ క్లబ్ లో నేత్రకు ఘన సన్మానం!

**ఎన్నో ఒడిడుకులు ఎదుర్కొని ఈ ఈ స్థాయికి చేరా**



ప్రజాభూమి, హిందూపురం

టీవీ9 న్యూస్ ప్రజెంటేటర్ నేత్రను సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఘనంగా సన్మానించారు. హిందూపురం కు చెందిన నేత్ర సాధారణ కుటుంబంలో జన్మించి... 2008లో టీవీ9 ఎలక్ట్రానిక్ మీడియాలో చేరారు. అప్పటి నుండి నిరంతరంగా ఆ ఛానల్ లోనే పని చేస్తోంది. ఈ నేపథ్యంలో నేత్రకు జాతీయస్థాయి అవార్డు లభించింది. గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా షాడో న్యూస్ రిపోర్టర్ గా ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నికల బరిలోకి దిగిన ప్రముఖ అభ్యర్థులతో కలిసి వెళ్లి ప్రజాభిప్రాయాన్ని తీసుకుంది. తనదైన శైలిలో హావభావాలను వ్యక్తపరుస్తూ యాజమాన్యం తనకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించింది. ఈ నేపథ్యంలో గత ఏడాది తరహాలోనే ఈ మారు కూడా బెస్ట్ న్యూస్ ప్రెసెంటేటర్ గా జాతీయ అవార్డు దక్కించుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సమావేశంలో నేత్ర మాట్లాడుతూ, ఎన్నో ఒడిదుకులు ఎదుర్కొని ఈ స్థాయికి చేరి 12 ఏళ్ల తరువాత తన స్వయంకృషితో అవార్డులు దక్కయన్నారు. ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, చైతన్య స్వచ్ఛంద సంస్థ గంగిరెడ్డి, లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ కు కలెక్టర్ ఘన స్వాగతం

ప్రజాభూమి, అనంతపురము



ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటి సోమవారం జిల్లా పర్యటనకు విచ్చేశారు. నగరంలోని ఆర్.అండ్.బి. అతిథి గృహంలో ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ శ్రీరామ్ తరణికంటిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న కూడా ఉన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677